Reg. No. 1118.

విడిపత్రిక అణ్ణన్న.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

VOL. 31. ANDHRA PATRIKA, MADRAS SATURDAY, 29 4-1944 No 25

కలరు కుంకము

సరస్వతి:—లక్ష్మక్కగారూ! ఎప్పుడు లేని కళ నేడు మీమొహంలో కనిపిస్తున్నదే! ఏమిటక్కా అది.
లక్ష్మమ్మ:—ఔనక్కా! ఏమంటారా! మొన్న మా యింటాయన చెన్నపట్నం వెళ్లారుగదూ! అప్పుడు టి. గురుస్వామిశెట్టిగారికొట్లో కలర్‌కుంకుమ కొనితెచ్చారు. అది పెట్టుకొన్నాను. అంచేత ఆకళ!
సరస్వతి:—అ అడ్రసు నాకుకూడ చెప్పుడూ కెప్పించుకుంటాను.
లక్ష్మమ్మ:—టి. గురుస్వామి శెట్టిగారు
144, ఆదియప్పనాయకన్ వీధి, జి. టి. మద్రాసు.

బాపాలాల్ అండ్ కో.,
శ్రేష్ఠమయిన వజ్రములు
చాల తక్కువధరలకు లభించు స్థలము.
రామకోటి బిల్డింగ్సు, రత్తన్‌బజార్, మదరాసు.

మోల్డేవియా రంగంలో జర్మన్‌సేనల కేంద్రీకరణ

పెద్దపెట్టున పోరాడడానికి రష్యనుసన్నాహం

దుర్బలస్థానాలకోసం జర్మనుల దేవులాట

మాస్కో, ఏప్రిల్ 27: రష్యన్ యుద్ధరంగ పరిస్థితినిగురించి తెలియజేసేవార్త లేమీ రావడంలేదని, అధికారవర్గాలవారు వార్తలను రహస్యంగా వుంచుతున్నప్పటికీ యుద్ధాన్ని బ్రహ్మాండమైన ధోరణిలో మిన్నుముట్టేట్లుగా సాగించడానికి తెరవెనుక సన్నాహం జరుగుతున్నదని రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు:—

"అధికార ప్రకటనలో పెద్దమార్పేమీ లేదు" అనే తెలియజేస్తున్నప్పటికీ, యుద్ధరంగంలోనూ, యుద్ధరంగానికి వెనుకవైపు తీవ్రమైన సంచలనం జరుగుతున్నమాట నిజమనిపించేడా ఇదే విలేఖరి వ్రాస్తున్నాడు.

ఈవిలేఖరి ఇంకా ఇలాకూడా వ్రాస్తున్నాడు:

"ఏ రంగంలో ఎంత రష్యన్ బలం వున్నదని జర్మనులు అనేకచోట్ల బహు జాగ్రత్తగా పరీక్షచేసి చూస్తున్నారు. బాల్టిక్ రాష్ట్రాల ముఖద్వారం వద్దన, కార్పేథియన్ పర్వత పాదాలవద్దన, రుమేనియా సరిహద్దులోనూ జర్మనులు ముఖ్యంగా ఇట్టి పరిశీలన చేస్తున్నారు.

మోల్డావియన్ రంగంలో జర్మనులు విశేషంగా సైనికబలాలను సమాయత్తపరుస్తున్నారు. సెబాస్టపోల్ రంగ పరిస్థితిఇలావున్నట్లు కొత్తగా వచ్చిన వార్తలు తెలుపుతున్నవి. రష్యన్ సేనల పరిశీలన స్థానాలనుంచి భూతద్దాలు పెట్టుకుని చూస్తే, సెబాస్టపోల్ భీకరులు కనిపిస్తున్నవి. నగర పొలిమేర్లలో వేలకొద్ది మందుగనులను మాటారు.

జాసీకి ఉత్తరంగా రష్యన్ విస్తృతభణ

బెర్లిన్, ఏప్రిల్ 29:

జాసీకి ఉత్తరంగా రష్యన్ సేనలు కొత్తదుడయాత్రను ప్రారంభించిన వనినేటి జర్మన్ ప్రకటన తెలుపుతున్నది. సెబాస్టపోల్‌వద్దన, దిపర డ్నిస్టర్ రంగంలోను రష్యనులు స్థానికదాడులు జరిపారనికూడా ఇదే ప్రకటన తెలుపుతున్నది.

వాన్ పేపన్ జర్మనీ చేరెను

స్టాక్‌హోమ్, ఏప్రిల్ 27:

టర్కీలోని జర్మనురాయబారి వాన్ పేపన్‌గారు అంకారానుండి జర్మనీ చేరినట్లు బర్లిన్ వార్త తెలుపుతున్నది.

రాయిటరు.

సైన్య ఉద్వాసన సమస్య

కామన్సులో ప్రశ్నలకు ఎమెరీ సమాధానం

లండను, ఏప్రిల్ 27:

దూరప్రాచ్య రంగాలలో యుద్ధం పూర్తి అయేవరకు భారతదేశంలోని బ్రిటిషు సైన్యాన్ని రద్దుచేయడం వుండదుకదా, వారి క్షేమాన్ని గురించి శ్రద్ధ వహించడానికి అనుసరించే విధానాన్ని గురించి ఎమెరీగారు ఏదైనా ప్రకటన చేయగలరా అని ప్రశ్నించగా ఇండియామంత్రి ఇలా సమాధానం చెప్పారు.

"ఇది బ్రిటిషుసైన్యానికీ, భారతీయ సైన్యానికీ సంబంధించిన ప్రధాన సమస్య. ఈ విషయాలనుగురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని మాత్రం మీకు నమ్మకంగా తెలియజేస్తున్నాను. సైన్యబలాలు ఉద్వాసనవిధానాన్ని గురించి చర్చించడానికి ఇది సమయం కాదని ప్రధాని చర్చిల్ సైతం ఇటీవలనే ప్రకటించాడు.

వార్డ్‌కన్య (కన్సర్వేటివ్): మీరు ఇచ్చిన సమాధానం ఇండియాలోని సేనలకు అధిక అసంతృప్తిని కలిగిస్తుందని గ్రహించగలుగుతున్నారా? ఇతరరంగాలలోని సైన్యాలకు ఉద్వాసన చెప్పినతర్వాత ఇండియాలోని సేనల క్షేమం విషయమై ఏవిధంగా శ్రద్ధవహిస్తాము? దయచేసి ఒక ప్రకటన చేయండి.

ఎమెరీ: "ఇది అతి ప్రధానమైన విషయం అని నేను అంగీకరిస్తున్నాను. ఇవన్నీ సైన్య ఉద్వాసన సమస్యకు చెందిన ముఖ్యాంశాలు.

వార్డు కన్య: "ప్రాచ్య రంగాలలోని సైనికుల క్షేమానికి భంగం రాదుకదా?

ఎమెరీ: దాన్ని గురించి ఆలోచిస్తున్న మాట నిజం.

కొర్కులాదీవి ఆక్రమణ

టిటోసేనలు సాధించిన కార్యం

లండన్, ఏప్రిల్ 27:

మార్షలు టిటోసేనలు మిత్రశత్రుల గుండ్లవర్షముక అండగా జేసుకొని అడ్రియాటిక సముద్రంలో కొర్కులా అను పెద్దదీవిని ఆక్రమించుకొనెను. డాల్మేషియా తీరాన గల దీవులకై పోరు యింకా సాగుచున్నది. యుగోస్లావు స్వతంత్ర సేనలు, మిత్ర నౌకాదళాలు కలిసి గత శని ఆదివారములలో యీ దీవులో దిగినవి. వారు వెలాలుకా అను రేవును పట్టుకొని లాపో అనే పట్టణమునకుండిన జర్మను శిబిరమును నిర్మూలమొనర్చిరి.

ఆ కొండప్రదేశములను శత్రువు వదిలి పోరు నొదగకుండా లొంగిపోయెను. 800 ఖైదీలు వశమైరి. రాయిటర్

గాంధిజీ అస్వస్థత

'కొంత ఆందోళనకు కారణమవుతున్నది'

బొంబాయి ప్రభుత్వం వారి ప్రకటన

బొంబాయి, ఏప్రిలు 28: బొంబాయి ప్రభుత్వంవారు యిట్లు ప్రకటించుచున్నారు:—

"గాంధిగారికి జ్వరం తిరిగి రాకపోయినా, యిటీవల వచ్చిన తీవ్ర జ్వరబాధనుండి అనుకున్నంతబాగా కోలుకోలేదు. వారు నీరసంగా నున్నారు. వారిస్థితి కొంతఆందోళన కలిగించుచున్నది."

కోహిమా పొలిమేరలలో యుద్ధం

అస్సాం విమానాశ్రయంపై శత్రువిమానాలభగ్నప్రయత్నం

ఇంఫాల్ రంగంలో శత్రుసంహారం

కోహిమా పొలిమేరలలో తెరలు తెరలుగా పోరాటం ప్రారంభమైందనీ, బిషణ్‌పూర్ వుత్తరాన మిత్రసేనలు శత్రుసేనలతో తలపడుతూనే వున్నవనీ ఇవాళటి అధికారప్రకటన విదితంచేస్తోంది.

సింహళం, ఏప్రిల్ 27:

"కోహిమాపొలిమేరలలో పోరాటం ప్రారంభమైంది. వుండివుండి పోరు సాగుతోంది. బిషణ్‌పూర్‌కు వుత్తరాన కంగ్లాబోంగ్బికి పశ్చిమాన, ఇంఫాల్‌కు నైరృతిన మన సేనలు శత్రుముఠాలతో తలపడుతున్నవి. బిషణ్‌పూర్‌కు పశ్చిమాన కంగ్విపద్ద మన స్థావరములపై శత్రువులు ఒక విఫలమైనదాడి చేశారు. ఇంఫాల్-కోహిమారస్తాన, కోహిమా-ఉఖ్రుల్ రస్తాన శత్రుస్థావరాలపై మన సంరంభం యథాతథంగానే వుంది. అరఖాన్ రంగాన మాయూశ్రేణులవద్ద శత్రు ప్రతిఘటన విరివిగా వున్నా మన సంరంభం జయప్రదంగా కొనసాగుతోంది. బుథిడాంగ్‌టన్నెల్ ప్రాంతాన శత్రువులు తీవ్ర నష్టాల పాజ్జేసి, ఒక శత్రుస్థావరాన్ని మిత్రసేన పట్టుకొంది. మోగాంగ్ లోయలో కామయాంగ్ పశ్చిమాన పదిమైళ్లలో వున్న మాంపిక్‌ను వైనాసేనలు ఆక్రమించినవి. ఒక అస్సాం విమానాశ్రయంపై దాడిచేయదలచినశత్రువిమానాలనుమిత్రవిమానాలు వెళ్లి అడ్డుకొన్నవి శత్రువిమానాలలో మూడు నాశనమై యుండవచ్చును. 5 నష్టపోయినవి. కోహిమా, ఇంఫాల్, టిడ్డిం ప్రాంతాలలో శత్రుస్థానాలపై బాంబులు వేసితిమి. బర్మాలో శత్రుస్థావరాలపై జరిపిన దాడులలో నాల్గు మిత్రవిమానాలు కనిపించటం లేదు' అని ఆగ్నేయ ఆసియా కమాండు ప్రకటన చెబుతోంది.

కోహిమాయుద్ధరంగం

కోహిమావైకి తొంగిచూచే ఒకకొండపైనున్న శత్రుసేనలను తరిమివెయ్యటానికి బ్రిటిషువారు తమసేనలను తెంపులేకుండా పంపుతున్నారు. ఇవాళ ఈ స్థావరాన్ని నిమ్కంటకం చేశారు. ఇక్కడ గ్రామంలో పోరు జరుగుతోంది. శత్రుసేనలు దెబ్బకాచుకునేస్థితిలో వున్నయి. కోహిమా-దిమాపూరు రోడ్డున వున్న జంక్షనును నిలుపుటానికే మిత్రసేనలీ ప్రాంతాన యుద్ధాలోదిగినయి. మొత్తంమీద ఈమధ్యన పోరు సడలింది. క్రిందటివారంలో 5 వేలమంది శత్రుసైనికులు గాయపడ్డారు. 5 వేలమంది మరణించారు. ఇంఫాల్ రంగంలో కొండలమీంచి ఉత్తరానికి శత్రువును తరిమివేస్తున్నాం. కంగ్లాబోంగ్బీవద్ద పురోగమనం సాగుతోంది. అయితే ఇంఫాల్‌పై శత్రువు ఎప్పుడు దెబ్బతీస్తాడన్నదే సమస్యగా వుండిపోయింది.

ఇంఫాల్ యుద్ధరంగం

మపావ్ ఉత్తరాన 23 వ తేదీన శత్రువులు ఒక భారతసేనవైపు వచ్చారు. ఫిరంగి యుద్ధం జరిగింది. 24 వ తేదీ వుదయం శత్రువులు వెళ్లిపోయారు. కాని ఒకగంటలోనే మళ్లీ వచ్చారు. ఈ దఫాగూడా విఫలులై పోయారు. మన సేనల వత్తిడి ఎక్కువై శత్రుసేనల చుట్టుముట్టింది. మధ్యాహ్నానికల్లా మపావ్ పడిపోయింది. దీనితో ఇంఫాల్ ఉత్తరాన కొంత శత్రుసంహారమైంది. మపావ్ తూర్పున ఒక భారతసేనపై శత్రువు ఫిరంగులు ప్రేల్చాడు. గాని తరువాత వాడే పూరకోటలనిపించింది. ఉఖ్రుల్‌రోడ్డున మిత్రపురోగమన జయప్రదంగా సాగుతోంది. 24 వ తేదీ వుదయం లామా గ్రామంలోని శత్రుస్థావరాలపై దాడి జరిపాము. ఇంఫాల్‌కు ఇది 32 మైళ్లు వుంది. అది అవాశేషట్టేసుకున్నాం. సాకపావ్, లామాల మధ్య రోడ్డుపై శత్రువు మందుగనులు పెట్టి మన పురోగమనాన్ని అడ్డజూచాడు. అని రాయిటర్సు ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు.

విమానం ఎక్కిన పిల్లవాని కథ

ఢిల్లీలో బ్రిటిషువైమానికుల వంటశాలవెనక కుర్రాడు ఒకడు వచ్చి ఏదో గోలచేసి నలుగుర్ని ఆకర్షించాడు. బెంగాలీభాష, దక్షిణాదిభాషల్లో మాట్లాడినా వాడిగోల ఎవడికీ తెలియలేదు. కాని అస్సామీభాష తెలిసిన ఒకతను పలకరించగ ఇల్లాచెప్పాడు. "నాపేరు గోవర్ధనుడు అస్సాంలో ఒక కుగ్రామం మాది. మా వూరిమీదకు జపానువిమానాలు ఒకనాడు దాడివచ్చాయి. అందులో మానాన్న చచ్చిపోయాడు. బేజారెత్తి నేను అడవుల్లో బడి పారిపోయాను. అక్కడ వూరికే రొదచేసే పెద్దపక్షులు కనిపించినయి. తలుపు తీసివుంటే అందులో ఎక్కి నిద్రపోయాను. ఆపిట్ట కరులుతోందని తెలుసుకున్నాను. కొంతసేపయ్యాక నెప్పుడు ఆగిపోయింది. లేచి మెల్లిగా బయటికివచ్చాను." ఈ కుర్రాడు ఎల్లావిమానంలో దూరాడో ఎల్లా కనుమరగించి వచ్చేశాడో అందరికీ అగమ్యగోచరంగానే వుంది. ఈ కబురు చెప్పినవాడిల్లా మాయమైపోయాడు. మళ్లీ ఎవరూ వాణ్ణి చూడలేదు. ఈ దఫా ఏ విమానం ఎక్కాడో ఎక్కడ దిగాడో?

అమెరికాజపానీయులు: ముగ్గురు గవర్నర్లచర్య

దేశీయ మంత్రి ఖండన

వాషింగ్టన్, ఏప్రిల్ 27:

అమెరికాలో ముగ్గురు రాష్ట్రగవర్నరులు అమెరికా జపానీయుల పట్ల జాతి విద్వేషపూరిత మనస్కులై ప్రవర్తించినా గని అమెరికా దేశీయమంత్రి నేను ఒక ప్రకటనలో తెలియజేసెను. శత్రువుకు ఉపకరించు విధ్వంసకచర్యలు జరుగుతవనే కారణంచెప్పి, అమెరికా పసఫికోస్తా రాష్ట్రములలో నుండి జపానీయులను అమెరికన్ పౌరులను అనేకమందిని ఇతర రాష్ట్రములకు అధికార్లు పంపించివేసినారు. జపానేతర అమెరికా పౌరులకుగల హక్కులు అమెరికా జపానీయ పౌరులకు లేవని ఆ ముగ్గురు గవర్నర్లు విశ్వసించిన ట్లున్నదని ఇప్పు తెలియజేసెను.

గ్రీక్ మంత్రివర్గం

కెయిరో, ఏప్రిల్ 26:

సోఫోక్లిస్ వెనిజిలాస్ ఆధ్వర్యంక్రింద ఏర్పడిన గ్రీక్ ప్రభుత్వం బుధవారంరాత్రి రాజీనామా ఇచ్చింది. సోషల్ డెమోక్రాట్‌పక్ష నాయకుడైన జార్జి పపాండ్రియోను కొత్త మంత్రివర్గం ఏర్పాటు చేయవలసిందని గ్రీక్ రాజు కోరాడు.

జార్జి పపాండ్రియో ప్రధానిగానూ, విదేశాంగమంత్రి గానూ పనిచేస్తారు. ఇతడు ప్రమాణ వచనాన్ని సైతం తీసుకున్నాడు. ఇతరశాఖల జనరల్ డైరెక్టర్లు తాత్కాలికమంత్రులుగా పనిచేస్తారు.

గ్రీక్ గెరిల్లాదళము లన్నిటినీ ఏకం చేయడం, అందరు కలిసి ఒకే మాతృభూమి, ఒకే ప్రభుత్వ, ఒకే జాతీయసైన్యంలో విశ్వసించి వుండడం తక్షణకర్తవ్యమని నూతన గ్రీక్ ప్రధాని దేశీయులందరినీ హెచ్చరించెను.

బొంబాయి, ఏప్రిల్ 28:

బొంబాయిలో నూతనంగా ఒక నౌకానిర్మాణ ప్రయత్నం జరుగుతున్నది ఈ నగరంలోని ఒక ప్రముఖ వ్యాపార సంస్థ ఇందుకై పూనుకున్నది. అప్పుడే పని ప్రారంభమైనదని కూడా తెలుస్తున్నది.

మడాంగ్ మిత్రసేనల వశం

హోలెండియాలో మరి రెండు విమానాశ్రయాల ఆక్రమణ

లండను, ఏప్రిల్ 27:

న్యూగినీలో ముఖ్యమైన జపాను స్థావరమగు మడాంగును మిత్రసేనలు ఆక్రమించెను. ఈ పట్టణమును దాని విమానాశ్రయాన్ని ఆస్ట్రేలియను సేనలు పట్టుకొనెను. హోలెండియా ప్రాంతంలో సైక్లాప్సు సెంటాని అను రెండు శత్రువిమానాశ్రయాలనుకూడా మనవారు ఆక్రమించుకొన్నారు. మడాంగుకు ఉత్తరముగా 250 మైళ్ల దూరమున అల్టాపేద్ద శత్రుప్రతిఘటన ఆగిపోయెను. అని జనరలు మెకార్థరు ప్రకటన తెలుపుచున్నది.

డచ్చి న్యూగినీలో హోలెండియా ప్రధాన విమానాశ్రయము బ్రిటిషు న్యూగినీలో మడాంగ్ సమీపమున నుండే ఎలెక్సిషాఫెను అను విమానాశ్రయము మిత్రవశమైందని యీ నాటి అధికార ప్రకటన తెలుపుచున్నది. రాయిటరు.

నిమిట్జు మెకార్థరు సమాలోచనలు

వాషింగటన్, ఏప్రిల్ 27:

పెసిఫికులో నీటిలోను భూమి మీదను యికమీద యుద్ధము ఏరీతిగా జరుపవలెననే విషయమును గూర్చి పెసిఫికు నౌకాదళాధిపతి అడ్మిరలు నిమిట్జుగారు జనరలు మెకార్థరుగారితో సంభాషించారు. రాయిటర్.

గాంధిజీ విడుదల సమస్య: ఎమెరీ మంత్రి విముఖత

ప్రమాదకరమైన అస్వస్థతకాదని

కామన్సులో ఇండియామంత్రి సమాధానం

లండను, ఏప్రిల్ 27:

గాంధీజీ ఆరోగ్యం విషయమై కామన్సుసభలో నేడు ఒకప్రశ్నవచ్చింది. ఇండియామంత్రి ఎమెరీగారు సమాధానం ఇస్తూ ఏప్రిల్ 19 వ తేదీన బొంబాయిగవర్నరు చేసిన ప్రకటనలోవున్న వృత్తాంతం మాత్రమే తనకు తెలుసునని, గతరెండు రోజులనుంచీ గాంధిగారికి జ్వరం తగ్గిపోయిందని ఆ ప్రకటనలోవున్నదనీ తెలియజేశారు. గాంధిజీ ఆరోగ్యం సంతృప్తికరంగా అభివృద్ధి చెందుతున్నట్లు కూడా బొంబాయి గవర్నర్ ప్రకటనలో వున్నదని ఎమెరీగారన్నారు.

కార్మికసభ్యుడు సోరెన్సన్ ఇలాప్రశ్నించాడు "అనారోగ్య కారణంగా రాజకీయ ఖైదీలను విడుదలచేసే ఆచారం ఇదివరకేర్పడింది. కాబట్టి, ఇప్పుడు గాంధిజీ బహుశా విడుదలవుతారనే అనుకోడానికి వీలున్నదా?"

ఎమెరీ: నేను ఇచ్చిన సమాధానాన్ని జాగ్రత్తగా ఆలోచించినట్లయితే గాంధిజీకి ప్రస్తుతం ప్రమాదకరమైన జబ్బు యేదీ లేదని మీకే బోధపడుతుంది.

సోరెన్సన్: జబ్బుగావుంటే రాజకీయ ఖైదీని విడుదలచేసే ఆచారం ఏర్పడిందని చెప్పాడు. ఇదివరకు ఒకఖైదీని ఈ కారణంవల్ల విడుదలచేశాము. అతడికి కూడా ఏమంత ప్రమాదకరమైన జబ్బుచేయనిమాట నిజమేకదా?"

ఎమెరీమంత్రి జవాబు చెప్పలేదు.

సర్ ఆస్వాల్డ్ మోస్లీ పూర్వకాలగా గాంధిజీకూడా రక్త సంబంధమైన జబ్బు ఏర్పడితే విడుదల విషయమై ఆలోచిస్తారన్న మాటని కార్మికసభ్యుడు జార్జిగ్రిఫిత్స్ వేసిన ప్రశ్నకుకూడా ఎమెరీమంత్రి సమాధానం చెప్పలేదు.

కోహిమా పోలిమేరలలో యుద్ధం

అస్సాం విమానాశ్రయంపై శత్రువిమానాలభగ్నప్రయత్నం

ఇంఫాల్ రంగంలో శత్రుసంహారం

కోహిమా పొలిమేరలలో తెరలు తెరలుగా పోరాటం ప్రారంభమైందనీ, బిషణ్‌పూర్ వుత్తరాన మిత్రసేనలు శత్రుసేనలతో తలపడుతూనే వున్నవనీ ఇవాళటి అధికారప్రకటన విదితంచేస్తోంది.

సింహళం, ఏప్రిల్ 27:

"కోహిమాపొలిమేరలలో పోరాటం ప్రారంభమైంది. వుండివుండి పోరు సాగుతోంది. బిషణ్‌పూర్‌కు వుత్తరాన కంగ్లాబోంగ్బికి పశ్చిమాన, ఇంఫాల్‌కు నైరృతిన మన సేనలు శత్రుముఠాలతో తలపడుతున్నవి. బిషణ్‌పూర్‌కు పశ్చిమాన కంగ్విపద్ద మన స్థావరములపై శత్రువులు ఒక విఫలమైనదాడి చేశారు. ఇంఫాల్-కోహిమారస్తాన, కోహిమా-ఉఖ్రుల్ రస్తాన శత్రుస్థావరాలపై మన సంరంభం యథాతథంగానే వుంది. అరఖాన్ రంగాన మాయూశ్రేణులవద్ద శత్రుప్రతిఘటన విరివిగా వున్నా మన సంరంభం జయప్రదంగా కొనసాగుతోంది. బుథిడాంగ్‌టన్నెల్ ప్రాంతాన శత్రువులు తీవ్ర నష్టాల పాజ్జేసి, ఒక శత్రుస్థావరాన్ని మిత్రసేన పట్టుకొంది. మోగాంగ్ లోయలో కామయాంగ్ పశ్చిమాన పదిమైళ్లలో వున్న మాంపిక్‌ను వైనాసేనలు ఆక్రమించినవి. ఒక అస్సాం విమానాశ్రయంపై దాడిచేయదలచినశత్రువిమానాలనుమిత్రవిమానాలు వెళ్లి అడ్డుకొన్నవి శత్రువిమానాలలో మూడు నాశనమై యుండవచ్చును. 5 నష్టపోయినవి. కోహిమా, ఇంఫాల్, టిడ్డిం ప్రాంతాలలో శత్రుస్థానాలపై బాంబులు వేసితిమి. బర్మాలో శత్రుస్థావరాలపై జరిపిన దాడులలో నాల్గు మిత్రవిమానాలు కనిపించటం లేదు' అని ఆగ్నేయ ఆసియా కమాండు ప్రకటన చెబుతోంది.

కోహిమాయుద్ధరంగం

కోహిమావైకి తొంగిచూచే ఒకకొండపైనున్న శత్రుసేనలను తరిమివెయ్యటానికి బ్రిటిషువారు తమసేనలను తెంపులేకుండా పంపుతున్నారు. ఇవాళ ఈ స్థావరాన్ని నిమ్కంటకం చేశారు. ఇక్కడ గ్రామంలో పోరు జరుగుతోంది. శత్రుసేనలు దెబ్బకాచుకునేస్థితిలో వున్నయి. కోహిమా-దిమాపూరు రోడ్డున వున్న జంక్షనును నిలుపుటానికే మిత్రసేనలీ ప్రాంతాన యుద్ధాలోదిగినయి. మొత్తంమీద ఈమధ్యన పోరు సడలింది. క్రిందటివారంలో 5 వేలమంది శత్రుసైనికులు గాయపడ్డారు. 5 వేలమంది మరణించారు. ఇంఫాల్ రంగంలో కొండలమీంచి ఉత్తరానికి శత్రువును తరిమివేస్తున్నాం. కంగ్లాబోంగ్బీవద్ద పురోగమనం సాగుతోంది. అయితే ఇంఫాల్‌పై శత్రువు ఎప్పుడు దెబ్బతీస్తాడన్నదే సమస్యగా వుండిపోయింది.

ఇంఫాల్ యుద్ధరంగం

మపావ్ ఉత్తరాన 23 వ తేదీన శత్రువులు ఒక భారతసేనవైపు వచ్చారు. ఫిరంగి యుద్ధం జరిగింది. 24 వ తేదీ వుదయం శత్రువులు వెళ్లిపోయారు. కాని ఒకగంటలోనే మళ్లీ వచ్చారు. ఈ దఫాగూడా విఫలులై పోయారు. మన సేనల వత్తిడి

బొంబయి అగ్నిప్రమాదనష్టం

భీమాకంపెనీలు భరించవట

విచారణసంఘ నియామకం:

బాధితులకు 5 లక్షల ప్రభుత్వవిరాళం

బొంబాయి, ఏప్రిల్ 27:

అగ్నిప్రమాదానికి భీమాచేసినవారు భీమా కంపెనీలవారిని నష్ట పరిహారం కోరగా, భీమా కాంట్రాక్టులో ప్రేలుడు వల్ల కలిగే అగ్నిప్రమాదానికి భీమాచేస్తున్నట్లు వివరింప బడలేదు గనక కాంట్రాక్టు ఫారములను జాగ్రత్తగా పరిశీలించి మరీ మాట్లాడవలసిందనికంపెనీల వారందరు ఒకే ప్రత్యుత్తరం ఇస్తున్నారు. ఈవిధంగా కంపెనీలు చేయవచ్చునని దేశంలోని న్యాయవాదులేగాక లండనులోని న్యాయశాస్త్రపుణులు సైతం కంపెనీలకు సలహా ఇచ్చినారని తెలుస్తున్నది.

విచారణసంఘ నియామకం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:

బొంబాయి అగ్నిప్రమాద కారణాలను కనుగొనే నిమిత్తం కేంద్ర ప్రభుత్వం ఒక విచారణ సంఘాన్ని నియమించడానికి నిశ్చయించుకున్నది. తక్షణం బాధితుల సహాయార్థం ప్రభుత్వం 5 లక్షల రూపాయలు విరాళంగా ఇస్తున్నది. విచారణ సంఘం అధ్యక్షుడుగా ఒక హైకోర్టు న్యాయమూర్తి వుంటాడు. అగ్ని ప్రమాదానికి ముందు, ప్రమాదం కలిగిన తర్వాత అధికార్లు తగినంత శ్రద్ధవహించి చర్యనైకొనిరా? అన్న సంగతిని కూడా విచారణసంఘం పరిశీలిస్తుంది.

ప్రమాద సమయంలో సుండె నిబ్బరం కలిగి వుండిన బొంబాయి ప్రజల ధైర్యసాహసాలను పొగడుతూ వైస్రాయి బొంబాయి గవర్నరుకు ఒక సందేశం పంపెను.

స్వస్తిక్ ఆయిల్ మిల్సు, లిమిటెడ్., బాంబాయి, బొంబాయి 15. సేల్సుడిపో: 21 కోరక్తోట్టి, జి.టి. మద్రాసు.

రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా
సెంట్రల్ ఆఫీసు, బొంబాయి.

నోటీసు

1944 జూన్ 9 నుండి 1944 జులై 1 వరకు (రెండు రోజులు సహా) బ్యాంకు షేరుదారిష్టర్లు మారుబడి, ట్రాన్సఫరుల రిజిస్ట్రేషను నిలిపి యుంచబడునని యిందుమూలమున తెలియజేయడమైనది.

సి. డి. దేశముఖ్,
24-4-1944 గవర్నరు.

"రాజాస్నో"

ఈ రోజులలో మేము మా 'రాజాస్నో' స్టాకును మాడీలర్లకు చాల మితముగా సప్లయి చేయుచున్నాము. దీనికికారణము గ్లాసు కంటెయినర్లు లభింపకపోవుటయే. కాబట్టి మా రాజాస్నో పృథాపుచ్చకుండ చాల జాగ్రతగా పొదిమిగా వాడుకొనవలసినదని రాజాస్నో వాడుకదారు లందరిని కోరుచున్నాము. సరుకు లేనికారణమున డీలర్లు మా రాజాస్నో మీకు సప్లయి చేయలేక పోతే, త్రొత్తసరుకు వచ్చేవరకు కొంచెము ఓపికతో వేచియుండగోరెదము. రాజాస్నో మాత్రమే శ్రేష్ఠమైనదని మీకు తెలియును. అందువల్ల కొంచెం వేచియుంటేనే మంచిది. మా రాజాస్నో నమ్మకమైన పేరుగల సాపులలో మాత్రమే కొనవలసినదని మా కాతాదారులను కోరుచున్నాము.

విదేశమారకము లావాదేవీలు

రూపాయలు తప్ప యితర కరెన్సీ నోట్లు, నాణెములుసహా యే విదేశ మారకములోనైన, కొనుట, అమ్ముట మొదలైన లావాదేవీలుజరుపునట్టియు రూపాయలలోగాని, విదేశపుకరెన్సీలలోగాని, యిండియా వెలుపలి దేశములకు సంబంధించిన హుండీలు, డ్రాఫ్టులు, కొనుట, అమ్ముట, లేక పైకము చెల్లించునట్టియు, వర్తకులు, డబ్బు మారకముచేయువారికి యిందు మూలమున తెలియపరచునదేమనగా, ఇండియా దేశరక్షణచట్టము 91 రూలు యొక్క నిబంధనల ననుసరించి, రిజర్వుబ్యాంక్ ఆఫ్ యిండియావారి అనుమతిలేకుండా విదేశమారకములో ఎవరును లావాదేవీలు జరుపగూడదు. ఏ విదేశమారకములోనైనా ముఖ్యముగా ఆఫ్గన్ మరియు యిరానియన్ నోట్లు, నాణ్యములు, హుండీలకు సంబంధించిన లావాదేవీలు జరుప గోరు వర్తకులు, డబ్బు మారకము చేయువారు యావన్మంది

మద్రాసు, రిజర్వు బ్యాంక్ ఆఫ్ యిండియా, యెక్ఛేంజి కంట్రోలు డిపార్టుమెంటు, అసిస్టెంటు కంట్రోలరు

గారికి లైసెన్సుకొరకు వెంటనే దరఖాస్తు చేసుకొనవలెను.

శ్రీ ద్వారకా తిరుమల దేవస్థానం

శ్రీ ద్వారకా తిరుమల గ్రామములో వేంచేసి యున్న శ్రీ వేంకటాచల స్వామివారి కళ్యాణమహోత్సవములు స్వస్తిశ్రీ చాంద్రమాన తారణనామ సంవత్సర వైశాఖ శు॥ ఏకాదశి మొదలు అనగా (4-5-44 తేదీ మొదలు ఏడు రోజులు 10-5-44 ఆఖరు వరకు) మహావైభవముగా జరిపించబడును. గాన, భక్తులెల్లరు శ్రీస్వామివారిని సేవించి, తీర్థప్రసాదములు గ్రహించి వారి అనుగ్రహపాత్రు లగుటకు కోరబడుచున్నారు.

లంక లక్ష్మణస్వామి, బి.యస్.సి.
మేనేజరు

శ్రీరాజా కమదన వేంకటరామారావు,
బహద్దర్ జమీందారు,
ధర్మకర్తల తరపు జనరల్ పవర్ ఆఫ్ అట్టర్నీ ఏజంటు.
15-4-44
దేవస్థానం ఆఫీసు, ద్వారకా తిరుమల.

పౌరాణికోక్తి

క్షీణించిన వీర్యశక్తిని పెంపొందించును. నరములకు పటుత్వమును కండపుష్టి నిచ్చును.
మెదడుపని చేయువారికి ఆత్మమిత్రము.
మలబద్ధకమును రూపుమాపును.

గంటల పంచాంగం

తారణ నం॥ వైశాఖ శు॥ సప్తమి
1944 సం॥ ఏప్రిల్ 29 శనివారం
శ॥ స॥ రా 12-41 పున ప 11-17 వర్జ్యం సా 7-54 మొ 9-38 కు.
శు॥ అష్టమి ఏప్రిల్ 30 ఆదివారం
ఆ॥ అ॥ రా 2-12 పూర్వ ప 1-12 వర్జ్యం రా 3-10 మొ 4-55 కు.

ఆంధ్రపత్రిక

తారణ నం॥ వైశాఖ శు॥ సప్తమి
శనివారము

అంతర్జాతీయ చలామణి

అంతర్జాతీయ చలామణి నిధిని గురించి, బ్రిటను అమెరికా లీ సారి ప్రకటించిన ప్రణాళికల యందు, వివాదాస్పదమగు అంశములు చాలవరకు తొలగింపబడెను. సంగ్రామానంతర కాలమున అంతర్జాతీయ వాణిజ్యమునకు, చలామణి చిక్కులచే ఇబ్బందికలుగకుండ చేయుటకుగాను, బ్రిటను అమెరికాలు మొదట యీ నిధిని దలపెట్టినవి. ఆ లక్ష్యమునం దిపుడును ఏ విధమగు మార్పును లేదు. కాని, అందు కిదివరకు ప్రకటింపబడిన అమెరికావారి "వైటు" ప్రణాళికయు బ్రిటిషువారి 'కీన్సు' ప్రణాళికయు గూడ సభ్యదేశముల ఆర్థిక స్వాతంత్ర్యమును తగ్గించుచున్నవను ఆక్షేపణకు గురియైనవి. కొత్త సూచనల యందట్టి ఆక్షేపణ కెక్కువ అవకాశము లేదు.

కొత్త ప్రణాళిక ప్రకారము నెలకొల్పబడు అంతర్జాతీయ చలామణి నిధి 200-250 కోట్ల పౌనుల విలువ గల బంగారు మూలధనముతో ప్రారంభింపబడును. ఈ నిధికి సభ్యులుగచేరదలచిన ప్రతిదేశమును బంగారు రూపముననో విదేశీయ చలామణి రూపముననో చెల్లింపవలెను. ఆ దేశము నందమలునందుండు చలామణికిని, అంతర్జాతీయ నిధి వారి బంగారు నకును గల మారకపు రేటును నిర్వచింపవలెను. ఈ రేటును, కొన్ని నియమములకు లోబడి, మార్చుకొనుటకు ప్రతిబంధకము లేదు. అట్టి దేశపు ఎగుమతులకును దిగుమతులకును గావలసిన విదేశీయ చలామణిని సప్లయి చేయుటకు, అంతర్జాతీయ నిధి సకల విధములసహాయ మొసర్చును. ఇది యంతయు బాగుగనే యున్నది. కాని ఈ నిధియొక్క పరిపాలన యెవరి చేతులలో నుండును? ఈ నిధి పరిపాలనలో, చిన్న దేశములకు సరియగు న్యాయము గలుగునని నమ్ముట యెట్లు? ఈ ప్రశ్నలకు ప్రణాళికకర్తలు సరియగు సమాధానము నొసగినటుల కనుపింపదు.

బ్రిటనుకును, అమెరికాకును గూడ నిధియందు సరిసమానమగు వాటాలే యుండుననియు అందుచే నీ యుభయులకు ఏ విధమగు పోటీయు నుండదని దెలియుచున్నది. ఇవిగాక రష్యా, చైనాలు ఈ నిధికి మూలస్థాపకులలో చేరునట. అనగా నీ నిధి ముఖ్యముగ నీ నాల్గుదేశములచే నిర్వహింపబడునని వేరుగ చెప్పనక్కరలేదు. వీనిలో రష్యా ఏ విధముగ నైనను తనహక్కుల రక్షించుకొనగలదు. చైనాస్థితి మాత్రము అటులగాదు. ఏడువత్సరముల సంగ్రామముచే, చైనా ఇప్పటికే ఆర్థికముగ శిథిలమై పోయినది. అందుచే నాదేశముల చాలకాలమువరకు అమెరికా వంటి ధనవంత మగు దేశముపై నాధారపడి యుండక తప్పదు. ఇట్టి స్థితిలో, నీనిధియందు చేరి సహకార మొనర్చుట, అమెరికా బ్రిటనుల ఆర్థికపాశములలో చిక్కుకొనుట యని ఇతరదేశములు శంకించుట కవకాశము లేకపోలేదు.

అంతర్జాతీయ చలామణి నిధిని గురించి మొదట దలపెట్టినపుడు, దుర్బల దేశములపై - అందు ముఖ్యముగ పాలితదేశములపై - బలవంత మగు దేశముల ఆర్థిక పాశములు కొంతవరకు సడలునని పలువురు భావించిరి. ఈ దేశము నందలి రూపాయి చలామణికిని - అంతర్జాతీయ చలామణికిని గల రేటు సరాసరి నిర్వచింపబడిన యెడల, రూపాయి నాణెము బ్రిటిషువారి స్టర్లింగు నాణెముపై ఆధారపడవలసిన స్థితి తొలగునని ఆశించినవారీ దేశమున చాల మంది లేకపోలేదు. కాని కొత్త సూచనల ప్రకారము బ్రిటిషు సామ్రాజ్య దేశములను ఒకే 'స్టర్లింగు' వర్గముగ పరిగణించుకొని, పరస్పరసంబంధముల బలపరచుకొనుటకు ఏవిధ మగు ప్రతిబంధకము లేదనియు, అట్టి ప్రతిబంధకమును బ్రిటిషు ప్రభుత్వమేమాత్రము సహింప దనియు బ్రిటిషు ఆర్థికమంత్రి ఆండర్సన్ గారు పార్లమెంటులో ప్రకటించిరి. ఈ విధముగనే, అమెరికా, ప్రపంచమున కొన్ని దేశములను 'డాలరు' దేశములుగ విభజించుకొని ఆ ప్రాంతములలో తన ఆర్థిక సంబంధముల నధిక మొనర్చుకొనుటకు ప్రయత్నింపవచ్చును. అందుచే, దుర్బలదేశములపై బలవత్తరము లగు దేశముల ఆర్థిక పాశము లికనైన తొలగు నను ఆశలకిక స్వస్తిచెప్పకొనవచ్చును.

కాని ఇట్టి ఏర్పాటు లెన్నియున్నను తుదకు, ప్రతిదేశమును గూడ తన ఆర్థికస్థితిని సంరక్షించుకొనవలెనన్న, తన ఎగుమతులును దిగుమతులును సరిసమానముగ నుండునటుల చూచుకొని తీరవలెను. ఆ యార్థిక సూత్రము నేయేర్పాటులును మార్చజాలవు. అందుకుగాను, ప్రతి ప్రభుత్వమును, తమ దేశపు ఎగుమతులపైనను దిగుమతులపైనను నియమముల విధింపకతప్పదు. అది, కోస్తాసుంకముల రూపమున నుండవచ్చును లేక, దిగుమతి ఎగుమతులు కంట్రోలు రూపమున నుండవచ్చును. దీనితో, పెనుకటి వలెనే, మరల వర్తకపు పోటీలు బయలుదేరును. అవితప్పి, ప్రపంచమున శాంతి నెలకొనవలెనని యెడల, ప్రతి దేశమును స్వాతంత్ర్యమునంది, పరపీడన తొలగవలెను అంతవరకును ఇట్టి అంతర్జాతీయ నిధు లెన్నియున్నను, సంగ్రామ కారణములగు వివాదములను కొలదికాలము ఆపగలవే గాని, తొలగింపజాలవు.

ప్రభుత్వం ప్రత్తిని కొనను ప్రారంభించింది

బొంబాయి, ఏప్రిల్ 27:

ప్రభుత్వంవారి రిటీవల గావించిన ప్రకటనలో, ప్రత్తికి కనీసపు ధరను హామీ చేయుచు సూచించియుండిరి. ప్రత్తి ధరలిపుడంతకంటె తగ్గుచుండుటచే - ఆధరలను నిలబెట్టుటకుగాను నేడు 8 వేలబేళ్ల ప్రత్తిని మణును 1 కి రు 50-8-0 చొప్పున కొనిరి. కరాచీలోగూడ ఇటులనే కొనుచున్నారు.

న్యూగినీలో గిల్వింకుజే చేరువను భూకంపం కలిగినట్లు (యిచటికి 4415 మైళ్లు) కొలాబా అబ్జర్వేటరీలో బుధవారం 8-35 గ. తెలిసెను.

అంతర్జాతీయ కార్మిక సమావేశం

ఇండియా ప్రాతినిధ్యం: కామన్సులో ప్రశ్న

లండన్, ఏప్రిల్ 27:

అంతర్జాతీయ కార్మిక సమావేశంలో భారతదేశం తరఫున హాజరవుకున్న ప్రతినిధులు ఇండియన్ ట్రేడ్ యూనియను కౌన్సిలుకు సంబంధించినవారు కారనీ, ఈ విషయమై ఇండియను ట్రేడ్ యూనియను కౌన్సిలుతో సంప్రతించడం జరిగిందా అని కార్మికసభ్యుడు సోరెన్సను ప్రశ్నించాడు.

ఎమెరీ మంత్రి ఇలా సమాధానం చెప్పాడు:

"అంతర్జాతీయ కార్మికసంఘ నియమాలను అనుసరించి పలుకుబడిగల కార్మిక సంఘాలవారు తమ ప్రతినిధులను నామినేట్ చేసినట్లయితే, ప్రభుత్వం ఆమోదించడం జరుగుతుంది. ఇండియన్ కార్మిక ఫెడరేషనూ, ఇండియను ట్రేడ్ యూనియను కౌన్సిలుకూ మధ్య రాజీకుదర్చాలని ఇండియాప్రభుత్వం ఎంతో కృషి చేసింది. ఐతే, ఈ కృషి ఫలించలేదు. అంచేత ప్రస్తుతం ఇండియన్ కార్మిక ఫెడరేషన్ చే నామినేట్ చేయబడిన ప్రతినిధులనే ప్రభుత్వం ఆమోదించింది"

సోరెన్సన్: "ఇండియన్ కార్మిక ఫెడరేషన్ కంటె ఇండియన్ ట్రేడ్ యూనియన్ కౌన్సిలు ఎన్నో రెట్లు ఎక్కువ ప్రధానమైన సంస్థ అనే విషయం ఎమెరీ మంత్రికి తెలుసునా?

ఈ అంశాన్ని కార్మికసభ "క్రిడెన్షియల్స్ కమిటీ" వారు బాగా నిర్ణయించగలుగుతారని ఎమెరీ సమాధానం చెప్పాడు.

బెంగాలు వ్యవసాయ రాబడి పన్ను

చట్టం ఆమోదింపబడెను

కలకత్తా, ఏప్రిల్ 28:

బెంగాలు అసెంబ్లీలో వ్యవసాయ రాబడి పన్ను చట్టం 99-68 వోట్లతో ఆమోదించబడెను. సాలీనా 3500 రాబడి మించిన వ్యవసాయదారు లందరిపై పన్ను విధించబడును. ఈ పన్ను వసూలు చేయుటకు యిదే మొదలు. అ. ప్రె.

'హిందూస్థాన్ రెడ్ ఆర్మీ'

నాగపూర్, ఏప్రిలు 27:

'హిందూస్థాన్ రెడ్ ఆర్మీ (విప్లవ సైన్యం)'కి చెందిన మగన్ లాల్ బేర్డ్, ఫూలాల్ గార్గపై రాజుపై యుద్ధం చేసిన నేరం మోపబడినది. కేసు విచారణ జరుగుతున్నది.

సాయుధంగా దోపిడులు చేశారనీ, విధ్వంసక చర్యలు జరిపినారనీ, హత్యలు చేశారనీ ఈ ముద్దాయిలపై మరొక కేసు వున్నది.

1942 ఆగస్టు గందరగోళాలకు సందర్భించిన చర్యలలో ముద్దాయిలు పాల్గొన్నారని ప్రాసిక్యూషనువాదం. యు ప్రె.

బరోడా దివాను రాజీనామా

మదరాసు, ఏప్రిల్ 28:

బరోడా దివాను సర్ వి. టి. కృష్ణమాచారిగారు తమ వుద్యోగానికి రాజీనామా నిచ్చారు. నిన్ననే ఛార్జిని వప్పజెప్పేశారనీ, పిఠాపురం మహారాజా గారి కుమార్తె సీతాదేవిని బరోడా మహారాజు వివాహ పర్యవసానమే ఇది అనీ ఇంకా ఆ వివాహం ప్రభుత్వసమ్మతం కాలేదనీ తెలుస్తోంది. కృష్ణమాచారిగారు 1927 ఫిబ్రవరిలో బరోడా దివానుగా చేరారు.

ఇవి వదంతులేనా?

బొంబాయి, ఏప్రిల్ 28:

వైస్రాయి కౌన్సిల్ విస్తరణ, ఎమెరీ ఇండియాప్రయాణం విషయములనుగురించి తనకేమీ తెలియదని నేడు డా॥ యస్. బి. ఖరేగారు నేడు తెలియజేసిరి. ఆ వార్తలకు ఆధారం లేదేమోనని వారు యునైటెడ్ ప్రెస్ విలేఖరితో అనిరి.

కనడా ప్రధాని

లండను, ఏప్రిల్ 27:

బ్రిటిషు ప్రధాని చర్చిలు చేసిన సూచనను బట్టి బ్రిటిషు ఉభయశాసనసభల సమావేశంలో ఉపన్యసించడానికి కెనడియను ప్రధాని మెకంజీకింగు అంగీకరించాడని ఉప ప్రధాని అట్లీ ప్రకటిస్తున్నాడు. తేదీ తరువాత నిర్ణయించబడుతుంది. రాయిటర్.

కెనడియన్ ప్రధాని ఉత్తర బ్రిటిషు విమానాశ్రయాన్ని ఈ రోజు చేరాడు. ఇతడు కామన్వెల్త్, ప్రధానుల సమావేశానికి హాజరు కావడానికి లండన్ వస్తున్నాడు. న్యూజీలెండు ప్రధాని పీటర్ ఫ్రేజర్ కూడా విమానంలో ఇంగ్లండు చేరాడు.

రాజుగారు

దండయాత్ర సేనల తణిఖీ

లండను, ఏప్రిల్ 27:

దండయాత్ర సేనలను తణిఖీచేస్తూ రాజుగారు మరొకరోజు గడిపారు. ఈసారి వీరు బ్రిటిషు సేనలను తణిఖీచేశారు. రానున్న మహాత్తర యుద్ధ సంఘటనలకు సంసిద్ధపడుచున్న బ్రిటిషు భాగీటాంకుదళాలను, కవచ వాహనాలను రాజుగారు పరిశీలించారు.

డన్‌కర్క్ వ్యూహ నిర్మాతపదవీ స్వీకారం

లండను, ఏప్రిల్ 27:

డన్‌కర్కునుంచి మిత్రసేనలు ఖాళీ చేయడానికి వ్యూహాన్ని నిర్మించిన బ్రిటిషు నౌకాదళాధిపతి వైస్ అడ్మిరల్ సర్ బెర్ట్రాం రామ్‌సేను త్రిరిగి సైనికశాఖలోకి తీసుకున్నారు. ఇతడు ఇదివరకు పదవి నుంచి విరమించాడు. రాయిటర్.

జర్మనులు విమానాలు దాచి ఉంచేరు

స్టిమ్సను గారి ప్రకటన

వాషింగుటను, ఏప్రిల్ 27:

యుద్ధ కార్యదర్శి హెన్రీ స్టిమ్సను గారు, జర్మనుల విమానబలమంతా ముందే అగత్యానికి దాచి యుంచుచున్నారని రి. వారి కర్మాగారాలు నాశనం చేయబడుచున్నందున వారివిమానశక్తి చాల తగ్గిపోయింది. కాని మన ప్రతి విమానదాడి ఒక పెద్ద యుద్ధంగా చేయుటకు తగినన్ని విమానాలు వారికింకా యున్నవి.

పసిఫికుసముద్రంలో గుడాలుకనాలు అనంతరం మిత్రసేనలు 1400 మైళ్లు ముందుకు సాగినవి. ఇంకను ముందుకు పోగలవు. జపానుసేవలో చేరిన జావా దేశీయులు కొందరు పట్టుపడిరి-అని చెప్పిరి.

జర్మన్ సేనల సంచలనం

స్టాక్‌హోం, ఏప్రిల్ 27.

స్వీడన్-డెన్మార్కుల మధ్య చిన్న బోట్ల ప్రయాణంపై విధించిన నిర్బంధాలను సడలిస్తున్నట్లు ఈ రోజున ప్రకటితమైంది. హెల్సింగ్ బోర్గులోవున్న జర్మన్ కన్సల్ ఫెర్రీలో ప్రయాణంచేసి హెల్సింగ్‌బోయరసు వెళ్లి అక్కడి జర్మన్ అధికారులతో సంప్రతించాడు. ఇదివరలో పాస్‌పోర్టులు పొంది స్వీడన్‌లోనే వుండిపోయిన డేనిష్ పౌరులు డెన్మార్కుకు తిరిగి పోవచ్చు.

డెన్మార్కునుంచి పోయేప్రయాణికులపై నిషేధం యథాప్రకారంగానే వున్నది. స్వీడన్ డెన్మార్కులమధ్య టెలిఫోన్ సంబంధాలు ఇంకా తెగిపోయివున్నవి.

జర్మన్ సేనలు పెద్ద ఎత్తున తరలిపోతున్న కారణంచేత డెన్మార్కును ఈ విధంగా వేరుచేయవలసి వచ్చిందని స్టాక్‌హోంలో తెలుస్తున్నది. శనివారంమొదలు ఇప్పటి వరకు జర్మనులు 200 మంది డేనిష్ ప్రజలను అరెస్టుచేశారు. యూరప్‌పై దండయాత్ర ప్రారంభం కాకపూర్వమే డెనిష్ గోరిల్లాదళాలను అరెస్టుచేయనుని జర్మనులు ఆదుర్దా పడుతున్నారు.

జర్మనీపై 8000 టన్నుల బాంబులు

5000 విమానాలదాడి

లండను, ఏప్రిలు 27:

రాత్రి చీకటిపడేసరికి, దాదాపు 5000 బాంబర్, ఫైటర్ విమానాలు 24 గంటలలో 8,000 టన్నుల బాంబులను యూరప్‌లోని శత్రు స్థావరాలపై పడవేసినవి. ఈవేళ అన్ని రకముల బ్రిటిషు అమెరికన్ విమానాలు పట్టపగటి దాడులు జరిపినవి.

నిన్నరాత్రి మిత్రవిమానాలు ఎస్సెను నగరంపై 2000 టన్నుల బాంబులు వేసినవి. ఒకజట్టు విమానాలు ఉత్తరానికి హాంబర్గుపైకి పోయినవి. జర్మనులు ఎక్కువ విమానాలను పంపి ఎదుర్కొన్నారు. విమానాలదాడి ప్రారంభించినప్పటినుండి మంటల బాంబులు వేస్తూవుండెను. సేలకను పడకుండా స్కీనుఫర్టుపై జర్మనులు మాడు మైళ్లవరకు పొగ తెరవేసిరి. అయినను మిత్రబాంబులవల్ల పూరంతా మంటలమయంగా వైమానికులకు అగుపడెను. విమానాలు 9 గంటలసేపు దాడిచేసినవి. 1200 మైళ్లు యెగిరినవి. సుమారు 1000 విమానాలు సాల్గొన్నవి.

పారిసుచేరువ విలిసెవ్యూసెంటు జార్జిపైగూడ దాడి జరిగి రైలుమార్గం పాడగొట్టబడెను.

"నాకేం తెలియదు"

ఇస్తాన్‌బుల్, ఏప్రిల్ 27:

బ్రిటిషు మిలిటరీ రాయబారవర్గం టర్కీకి వచ్చినదన్న విషయం తనకేమీ తెలియదని టర్కీలోని బ్రిటిషు రాయబారి నేడు రాయిటర్ విలేఖరితో చెప్పెను.

భారతసేనాని బాధ్యతలు

కామన్సుసభలో ఎమెరీ వివరణ

లండను, ఏప్రిల్ 27:

భారత సర్వసేనాని జనరల్ ఆకిన్‌లెక్ బాధ్యతలను గురించి కామన్సుసభలో ఎమెరీమంత్రి ఈరోజున ఒక ప్రకటన చేశాడు.

స్వతంత్రపక్ష సభ్యుడు ఎడ్గర్ గ్రాన్విలు ఇలా ప్రశ్నించాడు: "భారతదేశంలో జనరల్ ఆకిన్‌లెక్ ప్రస్తుతం నిర్వహిస్తున్న బాధ్యతలేమిటో, బర్మాకూడా ఇతడి సైన్యాధిపత్యంకిందికి వస్తుందో రాదో స్పష్టపరచగలరా?"

ఎమెరీ: జనరల్ ఆకిన్‌లెక్ భారత దేశంలోని బ్రిటిషు సామ్రాజ్యదళాలపై సర్వసేనాని. గవర్నర్ జనరల్ కార్యనిర్వాహకవర్గంలో యుద్ధశాఖాసభ్యుడు. యుద్ధశాఖా సభ్యుని హోదాలో ఇండియాప్రభుత్వం తరఫున ఇతడు కేంద్రశాసన సభలో ప్రసంగిస్తుంటాడు. మిలిటరీ వ్యవహారాలను, ఇండియాకు సంబంధించినంత వరకును యుద్ధపరిస్థితిని గురించీ ఇతడు ప్రసంగిస్తుంటాడు.

సర్వసేనాని కాబట్టి భారతదేశాన్ని రక్షించవలసిన బాధ్యత ఇతడిది. భారత దేశంలోవున్న సేనలపై ఇతడు అధ్వర్యం వహించి, వారికి శిక్షణకు, కట్టుబాటును గురించి ఇతడె శ్రద్ధవహిస్తాడు.

బర్మా ఇండియా సైన్యాధిపత్యం కిందికి రాదట. ఆగ్నేయఆసియా సైనిక కార్యాలయం ఏర్పాటైనప్పటినుంచీ, బర్మారంగంపై భారత సర్వసేనాని బాధ్యత తప్పిపోయింది. బర్మారంగంలోని సేనలపై లార్డులూయిస్ మౌంట్‌బాటెన్ అధ్వర్యం వహిస్తున్నారు. కాని, భారతదేశంలోని కొన్ని సేనలుమాత్రం (ఇవి ఆకిన్‌లెక్ అధ్వర్యంక్రింద వున్నవే) ఆగ్నేయ ఆసియా సర్వసేనానికింద వుంచబడినవి. కటిశిక్షణనుగురించి మౌంటుబాటెన్ శ్రద్ధవహిస్తాడు.

భారత సర్వసేనాని కార్యాలయం ద్వారా తనకు సంపూర్తిగా సంతృప్తికరమైన సహాయం చేయుచున్నదని లార్డు లూయిస్ మౌంటుబాటెన్ గవర్నరుజనరలుకు, భారత సర్వసేనానికికూడా తెలియజేశాడనికూడా వీరు తెలుపుచున్నారు. భారతసర్వసేనానికీ, ఆగ్నేయ ఆసియా సర్వసేనానికి మధ్య భేదాభిప్రాయాలు వున్నట్లు ఇక్కడ బ్రిటనులోనూ, అక్కడ అమెరికాలోనూ కొన్ని వదంతులు ప్రబలినవి. వీటికి ఏమాత్రం ఆధారంలేదు. శత్రువు వదంతులను బాగా వినియోగించుకున్నాడు. ఇట్టి విషప్రచారాన్ని మీరందరుకూడా ఖండిస్తారని నా ఆశయం."

బొంబయి దూది గిడ్డంగి అగ్నిప్రమాదం

అనేకలక్షల ఆస్తి నష్టం

బొంబాయి, ఏప్రిల్ 27:

బొంబాయిలో సౌకీ అను ప్రాంతమున ఒక దూదిగిడ్డంగిలో యీవాళ మధ్యాహ్నం గొప్ప అగ్నిప్రమాదం జరిగెను. నిప్పుఆర్పే దళాలు, మిలిటరీవారు కలిసి యీ మంటలనుండి చాలా ప్రయాసతో చాలా దూదిబేళ్లను, యితరవిలువైనసామానును సకాలము లో రక్షించగల్గిరి. కాని గిడ్డంగిమాత్రం పూర్తిగా కాలిపోయెను. అనేకలక్షల రూపాయల ఆస్తినష్టమైనదని యెంచబడుచున్నది.

ఈ అగ్నిప్రమాదానికి కారణం తెలియకున్నది. గిడ్డంగిలో విడిగా బయటపడియుండిన కొద్దిదూది మొదట తగులబడి తరువాత పెద్దగాలి వీచుటవల్ల గిడ్డంగి అంతా వ్యాపించినది. మధ్యాహ్నం 2-30 గంటలకు ప్రారంభమైన మంటలు రాత్రి 10 గంటలపుడు చల్లార్చబడెను. అ. ప్రె

పంజాబు మంత్రి బర్తరఫు

సిఫారసుగుమంత్రి విచారణ

కరాచి, ఏప్రిల్ 27:

పంజాబుమంత్రి పదవినుండి మేజరు షౌకత్ హయాత్ ఖాన్‌గారి బర్తరఫుగూర్చి అఖిలభారత ముస్లింలీగు కార్యవర్గము ముస్లింలీగు ప్రధానులు కలిసి వెంటనే ఆలోచించాలని సింధు ప్రచారశాఖామంత్రి హెచ్. హెచ్. గజ్దార్ గారు యీ క్రింది ప్రకటన చేశారు.

మంత్రివర్గంవారందరిచేత రాజీనామా నిప్పించి పుంల్మర్మాణం చేయటం సక్రమమైన పద్ధతి. తొలగింపబడినవారు అన్యాయం చేసుకోవచ్చు. లాహోరులో జరిగినదిగా మాన్యే ఏ ఉద్యోగిగాని ఏ మంత్రిగాని అట్టే కాలం అధికారంలో ఉండలేడు.

(అ. ప్రె.)

జిన్నా-ఖిజార్ సంభాషణలు భగ్నమైనవి

యూనియనిస్టుపార్టీకి ఆక్షేపణ

లాహోరు, ఏప్రిల్ 27:

జిన్నాగారికిని పంజాబు ప్రధాని ఖిజార్ హయాత్ ఖాన్‌గారికిని జరిగిన సంభాషణలు భగ్నమైనవి.

ఆ విషయమై జిన్నాగారు యీ క్రింది ప్రకటన గావించారు. పంజాబులోవుండే ప్రస్తుత మిశ్రమంత్రివర్గానికి యూనియనిస్టుపార్టీ పేరుకు బదులు ముస్లింలీగు కొయలిషనుపార్టీ అను పేరువుండాలనియు, ప్రతిముస్లీంసభ్యుడును లీగుకు తప్ప యితర పార్టీలకు విశ్వాసం చూపగూడదనియు నేను వ్రాతమూలముగా ఒక జాబుద్వారా పంజాబుప్రధానికి మరతులను తెలిపితిని. అతడు ఆ జాబును ఎందరి ద్వారా పంపిననూ అందుకోలేదు. ఆ మరతులకు యింతవరకు అతడు ప్రత్యుత్తరము గాని తెలుపలేదు.

ఈ విషయమున ఎట్టిదర్యైనకొనవలెనసే విషయం ముస్లింలీగు యిక నిర్ణయించును.

పంజాబుప్రధాని ప్రకటన

పంజాబుప్రధాని ఖిజార్ హయాత్ ఖాన్ గారిలా ప్రకటనచేశారు. యూనియనిస్టుపార్టీ పేరు మానాలని నన్ను జిన్నాగారు కోరారు. పంజాబులో మహమ్మదీయేతర నాయకులు యూనియనిస్టుపార్టీ అధ్వర్యం క్రింద మంత్రివర్గమునుఏర్పరచుటకు ఒప్పుకొన్నారుగాని ముస్లింలీగు మిశ్రమంత్రివర్గానికి వారు ఒప్పుకోజాలరు. నే నిపుడు ముస్లింలీగు మిశ్రమంత్రివర్గమును ఆమోదించాలని వారిని కోరేయెడల నేను నా వాగ్దానమునకు విరుద్ధముగా నడచినట్లగును. అ. ప్రె.

అడ్వకేటు జనరలు సర్ అల్లాడి వీడ్కోలు

హైకోర్టువారి ప్రశంస

చెన్నపురి, ఏప్రిల్ 28:

మదరాసు హైకోర్టులో ప్రధానన్యాయమూర్తి న్యా॥ సర్ మాకెట్, న్యా॥ కృష్ణస్వామి అయ్యంగార్లు యీవాళ సమావేశమై 15 యేండ్లు అడ్వకేటు జనరలు పదవిని అమోఘంగా నిర్వహించిన సర్ అల్లాడి కృష్ణస్వామిగారి సుగుణాభివర్ణనము గావించిరి.

ప్రధాన న్యా॥ యిలా చెప్పారు: న్యాయనిర్వహణం కోసం ధర్మపరిపాలనకోసం మీరు గావించినసేవ అనుపమము. ఒక్క నార్టనుగారు తప్ప మిగతా వారెవరూ కూడా మీరు యీ పదవిని నిర్వహించినంతకాలం నిర్వహించలేదు. వారి తరువాత మీరే యింతకాలం యీ పదవిని ప్రతిభాసమన్వితంగా నిర్వహించారు. మీరు చేసిన సేవకు నేను, నా సోదరన్యాయమూర్తులు కృతజ్ఞత తెలుపుకొన్నాం. ముఖ్యంగా నేను మీపట్ల చాలా ఋణపడియున్నాను. ఐదేండ్లక్రితం నేను వచ్చినప్పుడు హిందూ న్యాయశాస్త్రం సామాన్యంగా సూత్రాలు నాకు తెలిసియే యుండెను. అయితే మితాక్షరసూత్రాలుమటుకు అర్థంచేసుకోటంలో మీరు నాకు చాలా తోడ్పడ్డారు. రాజ్యాంగ సమస్యలకు చెందిన అనేక కేసుల్లో మీరు గావించిన సేవను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. మీ ఔదార్యం మీ విద్యాసక్తి మీ గణ్యతా అందరికీ తెలిసినవే. న్యాయప్రాంగణములోను ప్రజాహితజీవనంలోను కూడా మీ ఔదార్యం చాలా వన్నెకెక్కింది. అడ్వకేటు జనరలు హోదాలో మీరు మామూలుదిక వాదించకపోయినా న్యాయనిర్వహణంలో మీ అమూల్యమైన సహాయ్యం లభిస్తుందని ఆశిస్తున్నాము.

సర్ అల్లాడి కృష్ణస్వామి గారు ప్రశంసలకు కృతజ్ఞతలు తెలుపుతూ యీతవరకు ప్రభుత్వం తరఫున సేవ జేశామని, యిక సామాన్య మానవుని హక్కుల సంరక్షణకోసం కంకణం కట్టుకుంటానని చెప్పారు.

మదరాసు హైకోర్టుకు వేసంగి సెలవులు

మదరాసు, ఏప్రిల్ 27:

ఈ వారంతో మద్రాసు హైకోర్టు వేసవి సెలవులకై మూసేశారు. తిరిగి జూలై 10 వ తేదీని తెరుస్తారు.

గుంటూరు కృష్ణాబోర్డులు

ఆంధ్రా స్వరాజ్యపార్టీ అధ్యక్షులను శ్రీ గుమ్మడిదల వెంకట సుబ్బారావుగారు యీ రోజున స్థానికపాలనా ఎడ్మినిస్ట్రేటివ్ గారిని సందర్శించి కృష్ణా, గుంటూరు జిల్లాబోర్డు పునర్నిర్మాణమును గురించియు, సదరు బోర్డులలో తమ పార్టీవారికి తగు ప్రాతినిధ్య మొసంగుటను గూర్చియు విన్నవించిరి.

ఉద్యోగుల మార్పులు

టి. భాస్కరరావు నాయుడుగారు ఐ. సి. ఎస్. గుంటూరు జిల్లాకలెక్టరు 2 నెలలు సెలవుపెట్టి వెళ్లిరి.





హార్డువేర్ & మెటల్ యిండస్ట్రీస్ కంపెనీ,
HAUZ QAZI, DELHI.

ఐరన్ టబర్ & పాడ్ బోల్టు, ఆల్ డ్రాప్సు,	కీళ్లు, గొలుసులు, సూర్ డ్రైవర్లు, సుత్తెలు, రెంచీలు,	స్పానర్లు, వైసులు, ఊలులు,	స్లెయిన్ ఐరన్‌లు, హాక్ సా బ్లేడ్లు, ఐరన్ గ్లడ్ పైప్ ఫిట్టింగులు.

అన్నిరకాల కట్టడపు పరికరములు, పనిముట్లు సప్లయి చేయబడును.
వివరములకు వ్రాసి కనుగొనవచ్చును.

29-4-44 రాజా డైమండ్ ఇండస్ట్రీవారి
కామధేనుమార్కు వజ్రములు
TRADE MARK
RANGOON
KAMADHENU MARK
CHEMICAL DIAMONDS
REGISTERED
ప్రస్తుతకాలపు నవీననగలకు మిక్కిలి పొందికగలిగియున్నవి. మా ట్రేడ్ మార్కు సీల్‌పాకెట్లను గమనించికొనుడు. ప్రతి షరాబువ్యాపారులయొద్దను దొరకును.
రాజా డైమండ్ ఇండస్ట్రీ,
పెద్దబజారు, :: తిరుచినాపల్లి.
పార్టనర్లు: ఎం. రామస్వామి చెట్టియార్, ఆర్. సౌరిరాజు, ఆర్. గోవిందరాజులునాయుడు, ఎస్. రామచంద్రన్ పిళ్ళై.
Prompt attention to V. P. P. orders.

శతమూలికాదితైలమ్ & లేహ్యబ్రాహ్మీకసిందూరమ్
సమస్త సుఖవ్యాధులకు రాజౌషధము.
స్త్రీల ఋతుశూలలు, కుసుమరోగములను మాన్పును.
ఆంధ్రదేశమంతటా మా బ్రాంచీలు కలవు.
శాస్త్రీయమైన 202 ఆయుర్వేదౌషధములు విక్రయమునకు దొరకును.
శ్రీ భుజంగరావు వైద్యశాల, తాడేపల్లి, తూ॥ గోదావరి.

సంపాదక లేఖలు

ఆంధ్రపత్రికా సంపాదకులకు!

ఆర్యా,

ఈ తాలూకాకు బియ్యం బెజవాడ ఏరియానుండి దిగుమతి చేయుటకుగాను కడపలో శేల్ కో ఆపరేటివు స్టోర్సువారిని జనవరి నెలనుండి నియమించినారు. కాని యింతవరకు డిశంబర్ నెలలో వారికి నిర్ణయించిన కోటాబియ్యంగాని, జనవరి, ఫిబ్రవరి, మార్చి, ఏప్రిలు నెలల బియ్యంగాని యీ తాలూకాకు దిగుమతి చేయలేదు. ఫలితము బీదలకు బియ్యంలేక కష్టపడుటయే.

యింక యీ తాలూకాకు సమీప తాలూకాయగు ప్రొద్దుటూరు తాలూకా గ్రామాలలో వడ్లను సేకరించి ఈ గ్రామానికి తెచ్చియున్నారు. అయితే వాటిని గవర్నమెంటు సర్వీసులో నున్నవారికి మాత్రమే యిస్తూవున్నారుకాని యితర బీదప్రజలకుగాని సాధారణులకుగాని బొత్తిగాలేక చాలా అవస్థలుగా వున్నవి.

మరి కిర్సనాయిలు ప్రతినెలకు ఒక్కొక్క యింటికి (సాధారణముగా) ఒక్క సీసా యిచ్చులాగున డిస్ట్రిక్టు కలెక్టరువారు కార్డు ప్రసాదించినారు. ఆకార్డుకు మార్చి నెలలో ఒక సీసావంతున కొందరికి దొరికినది. మరి ఏప్రిలులో యింతవరకు యివ్వలేదు. యీ నెలలో యిచ్చే సూచనలేదని డీలరు చెప్పుతూ యున్నట్లు వింటూ యున్నాం. యిచ్చేమాటే చాలక అల్లాడుచుండగా బొత్తిగా లేకుండాచేయుట అధికారుల అలసత్వమో లేక ప్రజల దురదృష్టమో?

ఇంకనైనా యీ తాలూకా బీదప్రజల మొరల నాలకించి తగు ఏర్పాటులు సక్రమముగా జరుగులాగున ఏర్పాచేయుదురని ఆశించుచున్నారు. ఇట్లు,

బి. సుబ్బరాయశెట్టి,
25-4-44 జమ్మలమడుగు.

* * *

ఆంధ్రపత్రికా సంపాదకునకు.

అయ్యా,

నేటికి మన ఆంధ్ర విశ్వ విద్యాలయము వారు ప్రాచీన భారత దేశీయ వైద్యమగు ఆయుర్వేదమునందు పరీక్షల జరుప నిశ్చయించుట ముదావహము.

విశ్వ విద్యాలయమువారు తమ పరీక్షలకు మాతృభాషలోనే జరుపుట సముచితము. పాఠ్యక్రమమున కవసరమగు వైద్య గ్రంథము లన్నియు లోగడనే మాతృభాషలోని కనువదించబడియున్నవి. ఘ. వ. నైజాం ప్రభుత్వమువారు తమ వైద్యపరీక్షలను, ప్రభుత్వభాషయగు ఉర్దూలో జరుపుచున్నారు.

ఆంధ్రదేశమునందలి వైద్య పండితులందరిని, ఆహ్వానించి, చర్చించి, ఆంధ్రదేశమున కనుకూలమగు పాఠ్యక్రమమును యేర్పరుప విశ్వ విద్యాలయమువారిని కోరుచున్నాను. చిత్తగించవలెను.

గొల్లపూడి వెంకటసుబ్బయ్యశాస్త్రి
ఏ. వి. ఏ. సి.,
ఆయుర్వేదభిషక్, వినయాశ్రమం.

ప్రాత ఖాతాదారులకే అమ్మాలి

నూలు, వస్త్రాలకంట్రోలు నియమం

ఢిల్లీ, ఏప్రిల్ 27:

వస్త్రాలు, నూలు కంట్రోలు ఉత్తరువుప్రకారం నిర్ణయింపబడిన గోమఠరల నియమాలను ఉల్లంఘించకుండజేయుటకై, సవరణనియమములు 28 వ తేదీ అసాధారణ గజిటులో ప్రకటించబడెను. టెక్స్‌టైలు కమిషనరు అనుమతి లేనిది, ఉత్పత్తివారు లెవ్వరునుగూడ 1940, 41, 42 సం॥లలో తమద్దకొనని కొత్త వ్యాపారస్థులకు సరకు విక్రయించరాదని సవరణలో విధించబడెను.

గత మూడేండ్ల వ్యాపారం యొక్క లెక్కలను బట్టి నిర్ణయించిన మేరకు మించి వారికి సరకు విక్రయించరాదు (అ. ప్రె)

నూలు వర్తకులకు జరిమానా

చీరాల, ఏప్రిల్ 26:

ఈ పూరిలో నూలు వ్యాపారముచేయు నలుగురు వర్తకులు తమ లైసెన్సులలో చెల్పనిస్థలములలో నూలు వ్యాపారము చేసిరని మద్రాసు రాష్ట్రీయ టెక్స్‌టైలు కమిషనరుగారు మద్రాస్ (డీలర్స్) కంట్రోలు ఆర్డరు 8 వ క్లాజుక్రింద కేసు పెట్టిరి.

మేజిస్ట్రేటుగారు కేసులు విచారించి ముద్దాయిలు నేరస్తులని నిర్ణయించి యిద్దరికి చెరి రు 300/-లును, మరి యిద్దరికి చెరి రు 100/-లను జరిమానా విధించిరి. స్వ. వి.

ఇల్లు సోదా

భీమవరం, ఏప్రిల్ 25:

ఇటీవల తంబూరు జైలునుండి విడుదలైన శ్రీ పెద్దాడ రామచంద్రరావుగారి కొరకు నిన్న వేసిన పెద సుబ్బరాజుగారి ఇల్లు అతయు సోదాచేసిరి. కాని రామచంద్రరావుగారు అక్కడలేరు. ఏవిధమైన నిషిద్ధకాగితాలు దొంకలేదు. రామచంద్రరావుగారి విషయమై శ్రీ పెద సుబ్బరాజుగారిని ఎక్కువ ప్రశ్నలు కోరారు. ఒ. వి.

బంగారు వెండి వ్యాపారంపై పన్ను

మదరాసు ప్రభుత్వంవారు ఖాయం చేయుట

మదరాసు, ఏప్రిల్ 28:

మదరాసు ప్రభుత్వంవారు బంగారు వెండి వ్యాపారంపైన గూడ వస్తువిక్రయం పన్ను విధించునట్టి 1944 చట్టమును ఖాయం చేయుచు ఒక ప్రకటన గావించిరి.

ఈ చట్టం 9-3-44 తేదీన ప్రజాభిప్రాయార్థం ప్రకటించబడెను. సాలీనా రూ. 10 వేలనుండి 20 వేల వ్యాపారంగలవారిపై వస్తువిక్రయంపన్ను నెలకు రూ. 5 చొ॥న యిదివరకు చట్టం ప్రకారం గలదు. అది రూ. 10000—15000 మధ్య వ్యాపారస్థులకు రూ. 8 గను, 15,000 నుండి 20,000 వ్యాపారంగలవారికి రూ 12 గను క్రొత్తచట్టంలో మార్చబడెను.

రెండోమార్పు, అదివరకు పన్నునుండి మినహాయింపబడిన బంగారు, వెండి, పవరల వ్యాపారస్థులపై గూడ యీ పన్ను విధించుట.

పవరణ చట్టానికి వచ్చిన ఆక్షేపణలకు ప్రభుత్వంవారు జవాబుగ ఇట్లు తెలిపిరి:—

పేదవారు టోళ్లు వ్యాపారస్థులవద్ద కొనరు కావున, యీ పన్ను వృద్ధి చేసినచో పేదకొను బడి దారులే దాన్ని యిచ్చుకో వలసి యుండునని ఒక ఆక్షేపణగలదు. రూ 10000ల లోపు వ్యాపారస్థులు పన్నునుండి మినహాయింపబడిరి. కావున, పేద కొనుబడి దారులకు తగురక్షణ గలదు. ఇపుడు చేసిన పన్ను వృద్ధి చాల స్వల్పంకనుక అది వ్యాపారస్థులే భరించెదరని ప్రభుత్వం వారనుచున్నారు.

వెండి బంగారాల వ్యాపారంపై ప్రతికూలత నిరసనము ఎక్కువగ వెలువడెను. వ్యాపారం చేయువ సంస్థానాలకు, ప్రక్కనిరాజ్యానికి వెడలిపోతుం దన్నారు. పెద్ద వర్తకులు పన్ను లేని రిజర్వుబ్యాంకులోనే కొంటారుగాని మార్కెటులో కొనరని ఆక్షేపణగలదు. రిజర్వుబ్యాంకులో అమ్మకం ఒక్క మదరాసునగరంలోనే జరుగును. గనుక, అది టోకు వ్యాపారస్థులకే సరిపోవును. కొంతవ్యాపారం చేయువ సంస్థానాలకు పోవచ్చును. కాని అది ఎంతోయుండదు. సామాన్యంగా అందరుపై పూరికిపోయి కొనడంకన్న స్వస్థలంలోనే పన్నుయిచ్చి కొనుటకు యిష్టపడుదురు.

బంగారు వెండి వ్యాపారం వస్తువుల వ్యాపారవంటిది కాదు. బాంకింగు వ్యాపారంవంటిది కనుక దానిపై పన్నువిధించినచో కరెన్సీనోట్లపై నాణెములపై పన్ను విధించినట్లే యగునని ఆక్షేపించబడెను. ఈవాదం ప్రభుత్వంవారంగీకరింపరు. బంగారం, పవరలు నోట్లుకావు. వెండి బంగారాలు, యుద్ధపరిస్థితులలో ఎక్కువ లాభాలు పొందినవారి లాభపాటి తేరానికి కొంటారు.

వర్తకానికి విక్రయం పన్నులన ఆటంకం కలుగునపుడే పన్నుకి బదులు లైసెన్సు రుసుము వసూలు చేయబడును. వెండి బంగారాలకు అటువంటి ఆటంకముండదు. ప్రస్తుతం బంగారం ధర చాల అధికంగా నున్నను అనేకమంది కొని దాచుకొంటున్నారు. కనుక, నూటికి రూ॥ చొ॥న పన్ను వసూలుచేసిన అట్టే మార్పుండదు. కనుక పన్ను ఖాయంచేయు చట్టమును ప్రభుత్వంవారు శాసనం చేయుచున్నారు.

గూడూరులో కస్తూరిభవనము శంకుస్థాపన

ఏప్రిలు 18:—ఈదినము వేకువజామున శ్రీ కస్తూరిదేవి జ్ఞాపకార్థముగా గూడూరు మహిళాసంఘమువారు 'కస్తూరి భవనము' నకు శంఖుస్థాపన మహోత్సవమును గూడూరు డిప్యూటి కలెక్టరువారి పతి అంబుజమ్మాళ్ గారిచే జయప్రదముగా జరుపబడెను.

నర్సాపురం తాలూకా యువజనసభ

నర్సాపురం తాలూకా ప్రథమ యువజన మహాసభకు 12 గురితోకూడిన ఆహ్వానసంఘం ది 23 న ఏర్పడింది. ఆహ్వానసంఘ అధ్యక్షులు, కోశాధికారిగా కేశిరెడ్డి చలపతిరావుగారిని, కార్యదర్శిగా పి.టి. ప్రసాద్ గారిని ఎన్నుకున్నారు. మహాసభ మే 16, 17, 18 తేదీలలో నర్సాపురంలో జరుపడానికి చురుకుగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. (ఒ. వి)

గుంటూరులో కర్రల కరువు

గుంటూరు, ఏప్రిల్ 24:

గుంటూరులో కర్రలకరువు సంప్రాప్తమగుచున్నది. కోకో-ఆపరేటివుకర్రలడిపోలో నున్న కర్రలు రెండు మూడు, రోజులలో అయిపోవును. ఒకవారములో కర్రల దినమతి జరగనియెడల తప్పక గుంటూరు ప్రజలు కర్రలకరువువల్ల బాధపడవలసియుండును.

సల్లచర్మాన్ని అందపర్చుటకు శాస్త్రీయప్రక్రియ

"ఫ్లోరోజోన్" సహాయంతో, అందరు చూచిమెచ్చుకొనే ముద్దులొలుకు ముఖారవిందాన్ని పొందవచ్చును. ఇది మురికిని పోగొట్టటానికి శాస్త్రీయంగా తయారుచేయబడ్డది. అనేక సంవత్సరాల పరిశోధనా ఫలితం. ఇందులో ఓజోన్, అమ్మోనికిన్ ద్రవ్యాలు కలిసినవి. ఇవి చర్మములోనికి చొచ్చుకొనిపోయి అచట చర్మవర్ణములకు ఆధార భూతములైన రంధ్రములపై పనిచేయును. "ఫ్లోరోజోన్" చర్మమును పోషించి, మొటిమలు, మచ్చలు మొదలైన వాటిని పారద్రోలును. దాన్ని వాడటం చాల సులభం. ఏమీ హాని చేయదు. ఒక సీసాతెచ్చి వాడుకుంటే, త్వరలోనే మీ శరీర మార్పుకు మీరే ఆశ్చర్యపోతారు. పూర్తిమోతాదు ఒక సీసా రు 4/-. "ఫ్లోరోజోన్" యిపుడు నవనీతంగా కూడ దొరుకుతుంది. బుడ్డి రు.5/4.

FLORY LTD.,
P. Box No. 875, Bombay.
చెన్నరాజధానికి డిస్ట్రిబ్యూటర్లు:-
సౌత్ ఇండియా ఏజన్సీలు:
117, ఆర్మీనియన్ వీధి,
మద్రాసు.

పండిత నారాయణశాస్త్రులవారి ఆయుర్వేద నిలయములో అన్ని ఆయుర్వేద ఔషధములు దొరకును. అన్నివ్యాధులకు చికిత్సచేయబడును. వైద్యవారు.

పర్గో - లాక్సు
తరిదనవారిచిల్ల. తీయగా నుండును. పిత్తము, కలవొప్పి, కడుపులో వాయువు మొదలైనవాటిని నూపుమాపును.
ఏజెంట్లు కావలెను.
DAWN & Co.

కుష్ఠు, బొల్లి వగైరా
మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు గ్యారంటి చికిత్స: క్యాటలాగు ఉచితము.
జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

కెమిస్టు లందరివద్ద దొరకును.

రోగమునందు ప్రమాదావస్థ దాటినతరువాత, సంపూర్ణారోగ్యమును పొందుటకు రోగికి చాలకాలము పట్టును. దినదినాభివృద్ధిగా పుష్టిని, ఆరోగ్యమును రోగి పొందవలసి యుండును.

ఆరోగ్యమును, బలమును తిరిగి చేకూర్చుటకు మంచి ఆహారము తప్పక అవసరము. రోగులు ఘనరూపముగానున్న ఆహారము తీసికొనలేక, తదితరమైన అనేక ఆహారములందుకూడ అయిష్టతను చూపునపుడు, డాక్టర్లు వారికి హార్లిక్సునిత్తురు. హార్లిక్సు ఎంతో లేలీకయైన యాహారమునుటచే ఎట్టి సుకుమారమైన జీర్ణకోశమైనను సులభముగా జీర్ణించుకొనగలదు; అది ఎంతో రుచిగలదగుటచే ఎట్టి సున్నితమైన ఆకలిగల వారైనను, దానిని ఇష్టముతో నుపయోగింతురు. స్వతః అది పరిపూర్ణమైన ఆహారము. సరియైనట్టిదేగు, పెంచుగా పుష్టికరమైనట్టియు, ఆహారము. నీరశించిన శరీరమునకు క్రొత్త టిస్యూలను నిర్మించుటకును, నూతనశక్తి నిచ్చుటకును, తప్పనిసరిగా అవసరమగు పదార్థములను హార్లిక్సు కలిగియున్నది. మీ కెమిస్టునుగాని స్టోరులోగాని హార్లిక్సుకొరకు అడుగుడు.

హార్లిక్స్ ఆరోగ్యమును శీఘ్రముగా యథాస్థితికి తెచ్చును

H. 4145



.....వృత్తి.....మీ కుమారుని విషయమై మీ అభిలాష ఏమిటి? మొరటు పనిలో, దరిద్రంతో, అవస్థపడుతూ ఉంటాలనా? లేక, ఒక టెక్నికల్ వృత్తిలో జయశీలుడై అభివృద్ధికిరావలెననా? మీ కుమారుడు మెట్రిక్యులేషన్ వరకుగాని, మాధ్యమిక పాఠశాలా విద్యవరకుగాని, ప్రైమరీ తరగతివరకుగానీ చదివి ఉన్నట్లయితే అతనికి ప్రభుత్వ టెక్నికల్ శిక్షణ కేంద్రంలో అవకాశం ఉంది. అతను, బుద్ధి కౌశల్యములనిచ్చు టెక్నికల్ వృత్తి ఉచితంగా నేర్చుకొంటాడు. నేటినుంచే ధన సంపాదన ప్రారంభిస్తాడు. శిక్షణ పొందిన తర్వాత అతనికి రక్షణ శాఖలలోగాని, ఆర్డినాన్స్ ఫ్యాక్టరీలోగాని, సివిల్ ఫ్యాక్టరీలోగాని ఉద్యోగం వస్తుంది. యుద్ధానంతరం పరిశ్రమలలో లాభదాయకమైన టెక్నికల్ ఉద్యోగం చెయ్యడానికి అర్హత కలుగుతుంది

అతనికి ఉచిత టెక్నికల్ శిక్షణ యిప్పించండి

వృత్తులు పూర్తి వివరాలను తెలిపే ప్రాస్పెక్టస్ కోసం ఇప్పుడే వ్రాయండి. చేర్మను, మద్రాసు నేషనల్ సర్విస్ లేబర్ ట్రిబ్యూనల్, సుందరమహాల్, శేషాద్రి రోడ్డు, మద్రాసు. (కూర్గులోని వారును ఇదే చిరునామానకు వ్రాయవలెను.

★
ఇండియా ప్రభుత్వం
(కేంద్ర శాఖ)
టెక్నికల్ ట్రైనింగ్ స్కీం
★

గొప్పరలాలు! గ్రాండ్ పోరకి!!
నగరమ బంగారు-వారలనిపత్తుడు పొమ్మనేనుకోవచ్చును.

ఉంగరములు

ఇది బంగారు గిల్టువేసి నవి కావు. లోపల లోహపు కడ్డీమీద బంగారు రేకు తొడగబడి యుండి. కొద్ది ఖరీదుకి ఎక్కువ గౌరవము.

మా కాంట్రాక్టరులందరు మా టి.సి. యన్. గోల్డెన్ మెటల్ నగలు కొన్ని సంవత్సరాలయిన తరువాత వన్నె తగ్గుతున్నవి, అల్లు లేకుండా చేయబడినవని వ్రాసిన లేఖలకు మేము ఈ జీవిత కాల గ్యారంటీ రకాలను ప్రచారంలోకి పెట్టుకున్నాము.

ఉంగరము 1-కి రూ. 10-0-0.
బ. పి. కాళ్ళకు రూ. 0-10-0.

టి. సి. నాగలింగప్ప అండ్ కో., 280, వాల్‌టాక్సరోడ్, పి. టి. మద్రాసు, మరియు:-శ్రీ కె. ఎస్. తిమ్మప్ప శెట్టిగారు. గోపుతారి బిల్డింగు, విజయవాడ.

Allenburys
FAMOUS PRODUCTS
ఆలెన్ అండ్ హాన్‌బరీస్ వారి పెక్కు సరకులు యిదివరకు వలెనే తృప్తికరముగా ఇండియాలో మిత్రులకింకా లభించుచున్నవి. యుద్ధకాలంలో రవాణాలు మితపరుపబడి కొన్నిచోట్ల అసలే వీలులేకపోయినా, పరిస్థితులు చక్కబడటంతో క్రమేణ సప్లైలు మామూలుగా సాగింపబడుటకు అగ్రప్రయత్నాలు చేయబడును.

Allenburys
FOODS • FEEDERS • RUSKS
HALIBORANGE • BYNIN AMARA
PASTILLES • LIXEN • CASTOR OIL

Allen & Hanburys, Ltd.
(Incorporated in England)
CLIVE BUILDINGS, CALCUTTA

కీ॥ శే॥ వి. నరసింహస్వామినాయుడు

బెజవాడ, ఏప్రిల్ 28:

నందిగామ, పోలీసుస్కూల్ ఇనస్పెక్టర్ వి నరసింహస్వామినాయుడుగారు గత రాత్రి ఇక్కడి పోలీసుక్లబ్బులో గుండె ఆగిపోయి మరణించారు. దానము బూరు భూనీకేసు సందర్భంలో వీరు నందిగామనుంచి బెజవాడకు వచ్చారు. వీరి వయస్సు 47 సంవత్సరాలు. (స్వ వి.)

కీ॥ శే॥ లాడు గోవిందదాసుగారు

మద్రాస్, ఏప్రిల్ 28:

లాడు గోవిందదాసుగారు (72) జమీందారు బుధవారంనాడు రాయపేటలో స్వగృహమునందు కాలం చేసిరి. వీరు హిందూ మతాభివృద్ధికి ఎంతయు తోడ్పడి విరివిగ దానములు చేసిరి. తీర్థ సనాతనవాదులు, దానములకు పేర్గాంచిరి.

"విజ్ఞాన చంద్రిక" యాజమాన్యమున 29 వ తేదీ శనివారం సాయంకాలం 6-30 గంటలకు సమితి భవనమున "భక్త-పోతనామాత్యుడు" అను విషయముపై కె. సత్యనారాయణగారు బి. ఎ. బి. యల్. ఉపన్యసించెదరు."

రు. 50 లు బహుమతి
కుష్టు, బొల్లి వగయిరా
ఎంతమంది వైద్యులవల్లగూడ కుదరని కుష్టు, బొల్లి వగయిరా వ్యాధులు, యీ ఔషధ చికిత్సతో తప్పక నయమగును. కావున దీనిని వాడి మీదానను పోగొట్టుకొనుడు. పైపూతకు, లోపలికి సేవించుటకు మందు ఖరీదు రు 4/-లు. స్మృతి తెలియని, పుండ్ల కుష్టు-60 మోతాదులు ఖరీదు రు 3/8/- ఆంబులు యింగ్లీషులో వ్రాయుడు.
SANJIWANI AUSHADHALAYA,
No. 44, P.O, Warisaligunj, (GAYA).

గొప్పరకం రిస్టువాచి

ప్రతి గడియారమునకు రాళ్లు వేయబడినవి. స్వదేశ తయారీంపు, 5 సం॥లు గ్యారంటీ. టైము సరిగా చూపును. గుండ్రని క్రోమియం కేసు రు 16/- మేలురకం రు 18/- స్టీలైజు రు 20/- గోల్డుప్లేటెడ్ రు 22/- మంచిరకము రు 25/- మేలురకం రు 28/- రెట్టాంగ్యులర్ రు 30/- రోలుగోల్డు 10 సం॥ గ్యారంటీ. రు 35/- 15 జాయల్సు 12 సం॥ గ్యారంటీ. రు 40/- మేలు రకం రు 45/- పోస్టేజి అ 10 లు. 2 గడియారాలకు పోస్టేజి పుచితం. ఆంబులు యింగ్లీషులో వ్రాయుడు.
UNIVERSAL WATCH CO., (A.P.)
103, Hari Ghosh Street, Calcutta.

కస్తూరారిష్ట
అరటువ్యాధుల రోజులలో కలరా, అజీర్ణానికి ప్రశస్తమైన ఔషధం.
వెల రు. 0-12-0. పోస్టేజి రు. 0-9-0

కస్తూరి-కల్ప-రసాయనం
కస్తూరికలిసిన ఔషధం. పైత్యపు, పైత్యాయిడ్, ఉష్ణము, స్మారకము తప్పుట, మూర్ఛలు మొదలగువాటికి ప్రశస్తమైనది.
వెల రు. 1-8-0. పోస్టేజి రు. 0-9-0

KAVIRAJ
N. N. SEN & CO., LTD.,
AYURVEDIC CHEMISTS, DRUGGISTS & PHYSICIANS,
18/1&19, Lower Chitpur Road
CALCUTTA.

గనోక్వెల్


ఈశ్వర ఫార్మసీ, మద్రాసు
గనోక్వెల్, సెగ నివారిణి

రామకోటిశ్వరరావుగారి విడుదల

మదరాసు, ఏప్రిల్ 28:

శ్రీ కోలవెన్ను రామకోటీశ్వరరావుగారు (ఎం. ఎల్. ఎ.) శ్రీ జాస్తి జనపున్నయ్యగారు, తంజావూరు జైలునుంచి నిన్న విడుదలయినారు. వీరితో బాటు మరి రెండు అరవ డిటెన్యూలుగూడ విడుదలయినారు. పెరోలుపైనున్న నల్లురికి గూడ విడుదలచేసినట్లు ఉత్తరువులు అందినవి.

శ్రీ దండునారాయణరాజుగారు 1 నెల పెరోలుపై విడుదలచేయబడిరి.

సింధులో డిటెన్యూల విడుదల

కరాచి, ఏప్రిల్ 28:

సింధు ప్రభుత్వంవారు 12 మంది డిటెన్యూలను విడుదలచేయ నాలోచించుచున్నారు. కొద్ది మంది ప్రధాన కాంగ్రెసువారులను తప్ప తక్కిన వారందరిని విడుదల చేయవలచిరని ఒక ప్రభుత్వోద్యోగి తెలిపెను. విడుదలైనవారి రాజకీయ చర్యలపై కొన్ని ఆంక్షలుండును.

ఒరిస్సాలో విచారణ

కటకం, ఏప్రిల్ 26:

రాజకీయనిర్బంధితుల విడుదలను గూర్చి ప్రభుత్వంవారు ఆలోచించుచున్నారని ప్రభుత్వపక్షమున తెలుపుచున్నది ప్రతి వారివిషయం విచారించి శిక్షార్హు చేయుటకు పోలీసు ఇనస్పెక్టరు జనరలు పెర్కిన్సు గారు అధ్యక్షులుగాను, రిటైర్డు జిల్లాకలెక్టరు రా. బ. మన్మథనాథ బాసుగారు, రిటైర్డు జిల్లాజడ్జి రా. బ. సాధుచరణ మహంతిగార్లు సభ్యులుగాను ఒక ఉపసంఘం నియమింపబడెను. (అ ప్రె)

బెల్గాం డిటెన్యూల విడుదల

హుబ్లీ, ఏప్రిల్ 27:

బెల్గాం జిల్లాలో నున్న రాజకీయ నిర్బంధితులలో 150 మందిని విడుచుటకు బొంబాయి ప్రభుత్వంవారు నిశ్చయించిరి.

గాంధేగారి విడుదల

ఇండియా ప్రభుత్వంవారి ఉత్తరువుల ప్రకారం మదరాసు ప్రభుత్వంవారిచే నిర్బంధించబడిన గాంధేగారు యిటీవల విడుదల చేయబడిరి.

ఎర్నేని సుబ్రహ్మణ్యంగారి అరెస్టు

గుడివాడ, ఏప్రిల్ 25:

కోమరవోలు ఆశ్రమపరిస్థాపకులును, సుప్రసిద్ధ కాంగ్రెసు నాయకులగు శ్రీ ఎర్నేని సుబ్రహ్మణ్యంగారు నిన్నటిదినం భీమవరంలో అరెస్టుకాబడి కేదు యిచ్చుటకై దీసుకొనిరాబడి పోలీసు లాకపునందుంచబడిరి. వీరు ఇండియా రక్షణచట్టము 129 రూలు ననుసరించి అరెస్టుచేయబడినటులను, డిటెన్యూగా దీసుకొని పోబడుదురనియు తెలియుచున్నది.

వయోజన విద్యాసభ

దక్షిణ ఇండియా వయోజన విద్యాసభ 4 వ సమావేశము అడయారులో యీనెల 29 తేదీ 5 గంటలకు జరుగును. డా॥ ఎ. లక్ష్మణస్వామి మదల్యారుగారు ప్రారంభోపన్యాసము నొసంగెదరు.

జె. ఎల్. పి. రాకు ఎక్కోనియాగారు అధ్యక్షత వహింతురు. 30 తేదీ ఆదివారం స్త్రీలసభ ఉదయం 9-30 గంటలకు ఆర్. ఎస్. సుబ్బలక్ష్మిగారి అధ్యక్షతను జరుగును.

జగ్గయ్యపేటలో అగ్నిప్రమాదం

ఏప్రిల్ 25: నిన్న సాయంత్రం యీ పూరి మాలపల్లిలో షుమారు 50 యిండ్లు పరశురామప్రీతి అయినవి. ధాన్యం కొంత డబ్బు యింకా తిరుబండారములు కాలిపోయినవి. ఆశాత్రి శ్రీ బాకుసుండ్ల లక్ష్మీకాంతరావు, అప్పన వైశ్యుడు, గుండా పుల్లయ్య, రాయపూడి లక్ష్మీనారాయణ, నాగళ్ళ సత్యనారాయణగార్లు 400 మందికి అన్నదాన మొనర్చిరి.

తాడిపత్రి, ఏప్రిల్ 24:

నేడు వైశ్యకులమునకు చెందిన 15 యేండ్ల సుశీల అను విధవకన్యయును, బలిజకులమునకు చెందిన శ్రీ వై భక్తవత్సల నాయుడు అనుయుకతునికిని, శాస్త్రరీతిగా వివాహము జరిగెను.

MALARIDOL
TRADE MARK
CURE AND PREVENTIVE
CHRONIC AND OCCASIONAL
MALARIA
JAMBU & CO
MADRAS
మలేరిడాల్
ఇది మలేరియా జ్వరము, తలనొప్పి, నాడీ వ్యాధులను తక్షణమే పోగొట్టును.
జంబు అండ్ కో
మదరాసు.

క్లాస్టో
ఉపయోగించి
అన్ని దగ్గులను
నివారింపుము కాసుడు
40 మాత్రలపెట్టె 1-2-0
శాంపిల్ ప్యాకెట్ 0-1-0
నిర్భయముగా వాడవచ్చును
ఫ్లే కెమికల్ వర్క్స్, బెజవాడ.
మద్రాస్ అరుణాచలాచారిగారి ఏజెంట్లు క్రావెన్సు.
పిల్లలకు పెద్దలకు అందరికు

జపాన్ దండయాత్రను నిరోధించవలెను

కమ్యూనిస్టులపట్ల కాంగ్రెస్ వైఖరి

ఆంధ్ర కాంగ్రెసువాదుల సభ

ఏలూరు, ఏప్రిల్ 24:

ఈనెల 21 వ తేదీని పశ్చిమగోదావరిజిల్లా కాంగ్రెసువారులు, యిటీవల జైళ్లలో నుండి విడుదలయైనకాంగ్రెసుప్రముఖులను సమావేశమై, ప్రస్తుత పరిస్థితులను గురించి సమాలోచన చేశారు. సభకు జిల్లాలో అన్నిప్రాంతములనుండియు సుమారు 30 మంది కాంగ్రెసువారులు హాజరైనారు.

సమావేశమందు ప్రస్తుత క్షామపరిస్థితులు, ప్రభుత్వచర్యలు, అస్సాముపై జపానువారి దండయాత్రవలన ఏర్పడిన పరిస్థితి, కమ్యూనిస్టుపార్టీవారి ప్రచారము, దాని విషయముపై కాంగ్రెసువారవలంబింపవలసిన వైఖరి మున్నగు విషయములకుగూర్చి, సమాలోచన జరుపబడినది యుద్ధము భారతదేశములోనికి వ్యాపించి, శత్రువు దురాక్రమణ ప్రారంభించినప్పటికినీ, జాతీయప్రభుత్వము నేర్పాటుచేయవలసినదిగా దేశములోనున్న కాంగ్రెసేతర రాజకీయపార్టీలన్నీకూడ కోరుచున్న కోరికను నిరాకరించి ప్రజాభిప్రాయమును దృణీకరించిన ప్రభుత్వచర్యను సభవారు గర్హించుచూ, కాంగ్రెసు ఎల్లపుడూ దేశదురాక్రమణకు వ్యతిరేకము గనుక, అస్సాం ప్రజలు ధైర్యస్థైర్యములతో సర్వవిధముల జపానుదాడిని ఎదుర్కొనవలెనని ప్రోత్సాహపర్చుచున్నారు" అను తీర్మానము ఏకగ్రీవముగా అంగీకరింపబడెను.

రాజకీయ నిర్బంధితులకు సహాయము సమకూర్చు విషయమై ఏర్పడిన రాష్ట్రీయ సంఘమున కనుబంధముగా ఈ జిల్లాలో కూడ ఒకసంఘము మేర్పర్చి, ధనము సేకరింపవలెనని నిశ్చయింపబడెను.

దేశములో కమ్యూనిస్టుపార్టీవారు అవలంబించుచున్న ప్రచారము దేశమున కనర్హదాయకమని ప్రచారమున్నూ, నరసించుచూ, కాంగ్రెసు పలుకుబడిని నశింపచేయుటకు ప్రభుత్వముతో చేయి కలిపి కమ్యూనిస్టుపార్టీవారు చేయుచున్న ప్రచారమును కాంగ్రెసువారు నిరోధముగనూ సహకారము చేయరాదని సభవారు తీర్మానించుచూ, యిదివలలో ఆంధ్ర కాంగ్రెసునాయకులైన శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు, దేశభక్త కొండా వెంకటప్పయ్య, కల్లూరి చంద్రమౌళిగార్లు గావించిన ప్రకటనతో ఈ సభవారు కేకీభవించుచు తీర్మానించిరి.

జిల్లాబోర్డుల అధ్యక్షుల సంఘ వార్షికసభ

అధ్యక్షుల సభలో తీర్మానం

మదరాసు, ఏప్రిల్ 27:

చెన్నరాష్ట్రపు జిల్లాబోర్డుల అధ్యక్ష ఉపాధ్యక్షుల వార్షికసభ నిన్న సాయంకాలం సైదాపేటలో. కె. సీతారామరెడ్డి (ఆర్కాటు) అధ్యక్షతను జరిగెను. జిల్లాబోర్డుల అధ్యక్షులు ఉపాధ్యక్షులు గూడ సభకు వచ్చిరి. చెంగల్పట్టు కలెక్టరు ఎస్. రంగనాథంగారు ఐ.సి.ఎస్. ప్రారంభోపన్యాసము నొసంగుచు బోర్డులు పరిపాలన అభివృద్ధి చేయుగోరిరి. అధ్యక్షులు తమ ఉపన్యాసమునందు, బోర్డుహక్కులను తీసివేయుచు ప్రభుత్వం వారు అనేక ఉత్తరువులు గావించుటను విమర్శించిరి.

తరువాత అనేక తీర్మానములు గావించబడెను. అందు ముఖ్యమైనది: జిల్లాబోర్డు చేంబరు, సైదాపేటలో ముఖ్యస్థానంగా నుంచి ఏర్పాటుచేయుటకు ప్రభుత్వంవారు అనుమతించవలెనని కోరుచున్నది. ఈ చేంబరు స్థాపనకు నిబంధనలు తయారుచేయ చెంగల్పట్టుబోర్డు అధ్యక్షులు కన్వీనరుగ 9 గురు సభ్యులుగల సంఘం నియమింపబడినది.

ఎక్కైన్జు రాబడినుండి వస్తు విక్రయపన్ను రాబడినుండి బోర్డులకు భాగం ప్రభుత్వంవారు యివ్వాలి. రోడ్లమరమ్మతుల పూచీ ప్రభుత్వంవారు తీసుకొనేకబోర్డులపైనే యుంచి యెక్కువ ధనసహాయం చేయాలి

జిల్లాబోర్డుల రాబడి వృద్ధి అయేయార్థమేదయిన ప్రభుత్వంవారు చూచి కరువు భత్యాలకను అదనం ఖర్చు ప్రభుత్వంవారే భరించుకోవాలి.

ప్రభుత్వాదాయం మిగులు 6 కోట్లలో ఒకకోటి గ్రామప్రాంతాల అభివృద్ధికి జిల్లాబోర్డు ద్వారా ఖర్చుచేయాలి.

స్థానికసంస్థల పాలన విధానమునందలి మార్పు యుద్ధానంతరంచే యాలి. అని తీర్మానించబడెను.

బియ్యంరేషనింగు ప్రస్తుతం 60 మునిసిపాలిటీలందు అమలు జరుగుచున్నది. ఇకను అదనపు పంటగల జిల్లాలలో 20 మునిసిపాలిటీలయందు ప్రారంభింపబడలేదు. అవసర మున్న కొన్ని పంచాయతీలందుగూడ ఒక మోస్తరు రేషనింగు అమలునందున్నది.

ఒరిస్సాలో తుపాను నష్టం

110 కుటుంబాలకు హాని

కటకం, ఏప్రిల్ 26:

భద్రక చేరువను 15 వ తేదీన పెద్ద తుపానుగాలి చెలరేగి చాల గ్రామాలకు నష్టం కలిగించెనని ప్రభుత్వంవారు ప్రకటించుచున్నారు ఇంతవరకు వచ్చిన సమాచారంబట్టి 110 కుటుంబాలకు నష్టం కలిగెను. కొన్ని యిండ్లు కూలిపోయెను 12 మంది గాయపడిరి. ఎవ్వరూ చనిపోలేదు. స్థానికోద్యోగులు తగు సహాయం చేస్తున్నారు.

మదరాసు రేడియో

29-4-1944 శనివారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; మ॥ 2-10 యస్. రాధాకృష్ణన్ నాయుడు (క్లారియనెట్) మ॥ 1-40, 3-0 రికార్డులు. 2-30; రా॥ 7-0 సుందరితంపి. సా॥ 5-30 రా॥ 10-0 వి. సోమసుందరం. రా॥ 7-45 మునిరి సుబ్రహ్మణ్యఅయ్యరు. రా॥ 9-54 వ్యాయామక్రీడల విమర్శ (కే. యస్. రంగరావు)

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5; తెలుగులో వార్తలు. సా॥ 6-40 తెనుగు వీణ. (ఇంద్రగంటి హనుమత్శాస్త్రి పాటలు) 7-0 పారుటు-సైన్యం అన్యోన్య విశ్వాసం (తెలుగు ప్రసంగం) 7-10 గ్రామీణులకై తెలుగులో ప్రసారం.

30-4-1944 ఆదివారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; మ॥ 1-0 టి. యస్. గోమతి. ఉ॥ 9-0 గోవర్ధనగిరిధారి (తెలుగునాటిక) 9-30 తమిళ నాటిక. మ॥ 1-40; 3-0 రికార్డులు. మ॥2-10 రా॥ 7-10 యం. యస్. రంగరాజన్. సా॥ 5-30; రా॥ 8-45 టి. యస్. సుబ్రహ్మణ్యం (వీడేలు) సా॥ 6-40 కీచకవధ. 7-45 శ్రోతల పరిచయం. 8-0 కొత్తమంగలం వి. యస్. శ్రీనివాసన్. 8-30 యూనివర్సిటి లత్కై ప్రసారం. రా॥ 9-45 యూరోపియను సంగీతపు రికార్డులు.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5; సా॥ 7-25 తెలుగులో వార్తలు. రా॥ 9-30 నాగస్వరం రికార్డులు. 10-0 కొత్తమంగలం వి. యస్. శ్రీనివాసన్.

ఈ వారపు చిత్రాలు

(మద్రాసులో)

వెల్లింగ్టన్—"చెంచులక్ష్మి"
సాగర్—"రామరాజ్య"
ప్రభాత్—"పృథ్వీవల్లభ్"
స్టార్—"శకుంతల"
సెలెక్టు—"అన్-ఫిషరమ్"
క్రౌన్—"హరిశ్చంద్ర"
సరస్వతి—"పృథ్వీరాజు"
బ్రాడ్వే, పారగన్—"జగదేకప్రతాపన్"
కినిమా సెంట్రల్—"కదంబం"
గెయిటీ—"దాసిపిల్ల"
సన్—"దివాన్ బహదూర్"
రాక్సీ—North to the Klondike
న్యూగ్లోబ్—Riding High
న్యూ ఎల్‌ఫిన్‌స్టన్—Lady of Burlesque
మినర్వా—Great Guns
కాసినో—Slightly Dangerous
వెస్టెండ్—In This Our Life

మదరాసు ధరలు

మదరాసు, ఏప్రిల్ 28:—

వేరుపెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సుకోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం పెపినవస్తు డిలివరీపెనె 71-10-0; 73-0-0 వేరుపెనగ మూడె (ఇంగ్లీషు కాండి 500 పౌనుగంది) 1 కి చెక్కురకం 161-0-0 ఎక్సుపెల్లర్ సేల్స్టాక్సుతోపాటు 166-0-0 టు 167-0-0 పెంకాయ మూడె 38 పౌనుగల దస్సా 1 కి 17-2-9 కొబ్బరికాయలు (పిలోను రకం) 1100 కి 130-0-0-150-0-0; రెండో రకం కొరడాచేరి 95-0-0-105-0-0; ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనుగంది 1 వ రకం 201-0-0;

చక్కెర: కాన్పూరు 48-3-3. 49-8-3.

ఇంగాడు, పెండి: నరసను 1-కి (దోవరర) 52 8-0; నరసను 1 కి (ఎల్లరదర) 52 10-0 పెద్దాపురం తుం 76-8-0; గోదావరి పాపాకు 1 కి 76-0-0; ఏనుపెండి తుం 100 కి (రెడ) 140 4-0; తుంపెండి 1 కి 1-7-0.

న్యూయార్కు ప్రత్తిమార్కెటు

న్యూయార్కు, ఏప్రిల్ 27:—

న్యూయార్కు ప్రత్తి: మే 21-25/21-25 జూలై 20-76/20-76; అక్టోబరు 20-03 20 04 డిసెంబరు 19-81/19 81 జనవరి 19-73/19 73 మార్చి 19 60 / 19 60 మిడ్లింగ్ హోజరు 21 70

నూలు (గరిష్టధర) 21-25
(కనిష్టధర) 21 21

జూలై వాయిదా ధరలు

నేత ప్రారంభం నెల 20.74
విస్సు .. 20 68
నేత ముగింపు నెల 20 76
విస్సు .. 20 71

"స్టార్ రంగూన్ డైమండ్లు"
ఇతర డైమండ్లకంటె మేలైనవి.
ఏ. సుబ్బరాయులు చెట్టి,
షరాఫ్ మర్చంట్,
బిగ్ బజార్ స్ట్రీట్, తిరుచినాపల్లి.
మరాపు లందరివద్ద దొరకును.



వైమానిక బలప్రయోగము

జర్మనీదేశంలో ముందు జరుగబోయే సంఘటనల సూచనలు అప్పుడే కనబడుతున్నవి త్వరలోనే జర్మనీపై, మిత్ర వైమానిక నీలమేఘ పంక్తులు ఆకసమున దట్టముగా గ్రమ్ముకొనగలవు. ఇండియాలో మనము వాడుకొనుటకు లభించు నైటా-వీట్, యింకా యితర పీక్ ఫ్రీన్ బిస్కట్లు విశేషముగా యుద్ధ విజయమునకు అచట కావలసియున్నవి. అచటి వైమానికుల సహాయమునకై యీ బిస్కట్లు యుద్ధరంగమునకు తరలుట మనము సంతోషించవలసిన విషయము.

PEEK FREAN'S
Vita-Weat
REGD.
CRISPBREAD

న్యూ గ్లోబ్
మౌంట్ రోడ్ - మద్రాసు.
29-4-44 శుక్రవారంనుండి రోజూ 2 ఆటలు సా॥ 6-30, రా॥ 9-30 గంటలకు శుక్ర, శని, ఆది, మంగళవారాలలో మ॥ 3-30 గంటలకు ఎక్స్ట్రా మ్యాటినీలు.
Dorothy LAMOUR :: Dick POWELL :: Victor MOORE
నటించిన
ప్యారమౌంట్‌వారి RIDING HIGH
రంగుల చిత్రము
మొదటినుంచి చివరవరకు మిక్కిలి ఆసక్తిప్రదముగానుండు చిత్రము.

11-వ వారము
స్టార్ టాకీస్
రోజూ 2 ఆటలు 6-30 అండ్ 9-30.
శని, ఆదివారాలు మ॥ 3-30 గంటలకు మ్యాటినీలు.
శాంతారాం
అప్రతిమాన ప్రతిభాఫలితము
శకుంతల
మహాకవి కాళిదాసు అనశ్వరముగా రచించిన ప్రేమగాథ అనశ్వరముగా వెండితెరపై కెక్కినది!
దీనికి ముందు యితరములన్నియు సూర్యునిముందు దివిటీలవలె నుండును!
మొదటినుండి చివరవరకు మిక్కిలి తన్మయత్వమొందించు చిత్రరాజమిది!

GLUCONATE-D.
గ్లుకోనేట్ - డి.
విటమిన్ డి కలిగియున్న కాల్షియం
గ్లుకోనేట్ రుచిగల చాకొలెట్ బిళ్లలుగా తయారుచేయబడినవి. కాల్షియం తక్కువగా నున్నప్పుడు వాడవచ్చును. గర్భిణి స్త్రీలకు, పసిపిల్లలకు పాలిచ్చుతల్లులకు, ఎముకపుష్టి ఏర్పడుటకు పిల్లలకు ఉపయోగింపవచ్చును.
ఐ. టి. యల్. ప్రాడక్టు.
గవర్నమెంటు ఇండస్ట్రియల్ అండ్ టెస్టింగు లేబరేటరీ,
మల్లేశ్వరం పోస్టు, — — — బెంగుళూరు.
మదరాసు రాజధానికి ఏజంట్లు:
బెస్టు అండ్ కంపెనీ, లిమిటెడ్.
తపాలాపెట్టె నెం. 63, మదరాసు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7 Thambu Chetty Street. G.T.Madras a